పెద్దకథ

# [illegible]

శ్రీ యన్ ఆర్ నంది

ఆరుగుమీద జానకిని చూసి, మెట్లెక్కుతున్నవాడల్లా కళ్లెం వేసినట్టు ఆగిపోయి అలానే ఆమెకేసి తేరిపారచూస్తూ వుండిపోయాడు జానకి చిరునవ్వునవ్వుతూ బుచ్చిబాబు దగ్గరగా వచ్చి అంది

"అలా తేరిపార చూస్తావేం, నేనే జానకిని"

"అవును నువ్వేలే– కాని ఎక్కణ్ణుంచని?"

"తర్వాత చెప్తా, ముందు లోపలికి రా"

బుచ్చిబాబు ఆతృత తగ్గలేదు మళ్లా అడిగాడు "నువ్వొక్కదానివేనా లేక శేఖరం గూడా వచ్చాడా?"

జానకి సమాధానం చెప్పకండా లోపలికి రెండడుగులు వేసింది ఇంకా బుచ్చి మెట్లమీంచి పైకి రాకపోవడంతో మళ్లా వెనక్కి తలతిప్పి "బ్యాంక్ లెక్కల్లో బుర్ర పాడుచేసుకొని యిప్పుడే వస్తున్నట్టున్నావ్ లోపలికి ముందొచ్చి స్నానం చెయ్ తర్వాత సావకాశంగా కూచొని విందువుగాని" అంది

లోపల ఎలాంటి దుగ్ధ వున్నప్పటికీ, బుచ్చి అప్పటికిక మాట్లాడలేక, ఆమె ననుసరించి లోపలికి వెళ్లాడు

స్నానానికి నీళ్లుతోడి నూతిదగ్గర జానకే స్వయంగా పెట్టింది బుచ్చి వచ్చాడు స్నానం చేస్తున్నంతసేపూ యిదే ఆలోచన, కనీసం ఉత్తరమన్నా లేకండా జానకి యింత అగస్మాత్తుగా వచ్చేసిందేమని! ఊహించగలిగినంతవరకు వూహాగానం చేశాడు కాని లాభం లేకపోయింది

స్నానం పూర్తయినతర్వాత బుచ్చి లోపలికి వచ్చాడు భోజనం గూడ జానకి స్వయంగా పెట్టింది అప్పుడే పక్కింటి నుంచి వచ్చిన తల్లి గుమ్మందగ్గర నిలబడి, వడ్డిస్తున్న జానకికేసి చూస్తూ వుండిపోయింది బుచ్చి భోజనానికి వుపక్రమించాడు జానకివచ్చి స్టూలుమీద కూచొంది తల్లిదృష్టి మాత్రం జానకిమీదే వుంది కాని జానకి మాత్రం ఎవరినీ చూడలేదు తెల్లగోడకేసి చూస్తు మూగప్రతిమలా వుండిపోయింది సరిగా ఆ సమయానే ఎందుకో ఆమె కళ్ళనించి నీళ్ళు సన్నగా తిరిగాయి

"ఎందుకే ఆ చేతగాని యేడుపు? చెప్పేదేదో సరిగా చెప్పు"

గుమ్మం దగ్గరనించి తులసమ్మ మాటలు వినిపించేసరికి, బుచ్చి చప్పున తలెత్తి యిద్దరికేసి చూశాడు కాని దృష్టి జానకిమీద పడేసరికి ఆ దృష్టీ, ఆ తెరచిన నోరూ అలానే కాసేపటివరకు వుండిపోయాయి

కళ్ళనించి ఝల్లున రాలిన కన్నీటిబొట్లని, చీరచెరగుతో తుడుచుకుంటూ జానకి– "అవునమ్మా నాకు దేవుడు ఏడుపే రాశిపెట్టాడు"అంది అస్పష్టంగా

తల్లికి ఆవేశం ఆగింది కాదు గడప యివతల కాలితో పెద్ద ధ్వని చేస్తూ "దేవుడు కాదు నీకు రాశి పెట్టింది, మనుషులే ఈ మనుషులకి కావలసినంత బుద్ధీ, జ్ఞానం వుండిగూడ మూర్ఖులైపోతారు వాళ్లమీద పడి ఏడవక, ఎవరో, ఎవరోఅంటూ ఏడుస్తావేం!"అని అరచింది

"అసలు ఏమయిందో చెప్పకండా ఈ రాద్ధాంత మేమిటి?" చిరాకుగా బుచ్చి అన్నాడు

తల్లి తోకతొక్కిన తాచులా బుసలు కొట్టింది "చేసిన ఘనకార్యానికి సిగ్గుపడకండా ఏమిటా చిరాకులు?—"

పరిస్థితి చాలావరకు పోతుందని జానకి స్టూలుమీంచి లేచి ఛప్పున తల్లి నోరు మూసేసింది అయినా తులసమ్మ మండిపోతున్న గుండె చల్లారలేదు జానకి యిటు బుచ్చికేసి తిరిగి అతని ముఖంలో రంగులు మారటం కనిపెట్టి అతని ప్రశ్నకి సమాధాన మిస్తున్నట్టు అంది

"నేను ఆ యిల్లు వదలి వచ్చేశాను బుచ్చీ"


"హాఁ"అన్నాడు ఆశ్చర్యంగా

"అవును, ఇంకెప్పుడూ ఆ గడప తొక్కనని వచ్చేశాను వాళ్ళతో మనకిక ఎలాంటి సంబంధమూ లేదు"

తను భోంచేస్తున్నట్టే మరచిపోయాడు బుచ్చి ఎత్తినముద్ద అలానే వుండిపోయింది గుండె తీవ్రంగా కొట్టుకొంటోంది కళ్ళల్లో, ముఖంలో మచ్చుకో నెత్తురు చుక్కైనా లేదు!

"అవును బుచ్చీ, నన్ను చీకట్లో తోసేశారు కళ్లు కనిపించక అందులో నా శక్తికొద్దీ దేవులాడాను, కాని లాభం లేకపోయింది విరక్తిపుట్టి అట్టడుగున పడిపోవాలనుకున్నాను కాని పాదాలకి అడుగు దొరకలేదు వెలుతురు కోసం తలెత్తితే-


అది ఆమెకెన్నడూ ఆశాభంగం కలిగించలేదు!



గర్భాశయ వ్యాధులచే బాధపడుచున్న స్త్రీలు తరుచు "అరుణా"పై ఆధారపడుచున్నారు అది వారికెన్నడూ ఆశాభంగం కలిగించలేదు పటువైన మూలికలచే తయారుచేయబడిన "అరుణా" స్త్రీల ఋతు సంబంధమైన వ్యాధులను పోగొట్టి సత్ఫలితావము కల్గించును



అరుణ

ప్రసిద్ధ గర్భాశయ బలవర్ధక ఔషధము

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మద్రాసు-17

చివరికి నాకు కనిపించింది యిదొక్కటే దారి"

ఈమాటల్ని కతల్లి సహించలేకపోయింది చేతుల్లో కూతుర్ని ఒక్క తోపు తోసేసింది

"ఛీ! ఏ ముఖంతో ఎవరింటికి తల దాచుకోడానికి వచ్చావ్? ఎవరిల్లే యిది? పో- ఆ గోదార్లో పడు"

జానకి తల్లిదగ్గరికి వచ్చి విసురుగా అంది "ఎందుకమ్మా నీకాకోపం? బుచ్చిమాత్రం నాకు పెళ్లి చేసేప్పుడు, చివరికిలా జరుగుతుందని కలకొంచాడా? తనకి తెలిసుంటే, చెల్లెల్ని యిలా పీక పిసకడానికి ఒడిగడతాడా?"

"చెల్లెలు, ఎవరికి!" వెటకారంగా ఆ మాటల్ని వుచ్చరించి, ఊర్ధ్వస్వరంతో "ఎవరికే చెల్లెలివి? నువ్వతగాడి స్వంత చెల్లెలివైతే నీ పీక చూస్తూ చూస్తూ కోసేస్తాడా?" అరచింది

జానకి తల్లి నోరు మూసేసింది "పోనీలే అవన్నీ యిప్పుడెందుకు వూరుకోండూ" అంది ప్రాధేయపడుతూ

తులసమ్మ వూరుకోలేదు గొంతుక మరింత పెద్దదిచేసి ఉరిమింది "ఇహ వూరుకోకపోతే వురెట్టుకోంటానా ఆ వాళ సంబంధం తెచ్చినపుడే నేను వద్దన్నాను- పోనీ, అప్పుడు నేనెవర్తిని, ఈ యింట్లో గులాంలా, దాసీముండలా వచ్చాను, కాని మీ నాన్నగారు కూడా వద్దని శతపోరు పెట్టారు విన్నాడా ఈయనగారు? ఎంతో తనమాటే వెల్లాలనే పంతంతో నన్ను కాదని ఆ త్రాపిముఖాలతో ఈ సంబంధం కుదిర్చాడు"

"పోనీమ్మా, అవన్నీ ఎందుకు తవ్వడం"

"తవ్వడమా? కడుపులో గరళం మండిపోతుంటేను నేను ఆ వేళే చిలక్కి చెప్పినట్టు చెప్పాను మన హోదాకు వాళ్లు సరిపడరని, మనకీ వాళ్ళకీ చుక్కెదురని వింటే కదూ? అన్నా, నా మాటమీద నిలబడవలసినవాళ్లు, వీళ్ళా ఎదిరించడమని పంతానికి మరి కట్టబెట్టాడు

ఇక లాభంలేక జానకి తల్లి చేతులు పట్టుకొని లోపలికి తీసుకవెళ్ళబోయింది

ఇంతలో జోళ్లు చప్పుడు చేసుకొంటూ పంతులుగారు వచ్చారు వస్తూనే "ఏంవిటోయ్, మీ అరుపులు గోదావరి గట్టు వరకూ వినిపిస్తున్నాయ్ అంత అరవవలసినంత రాపిడివిషయం ఏవిటో నాకూ కాస్త వినిపిస్తరూ"అంటూ భార్య పక్కనున్న పిల్లను చూచి, ఛప్పున గుర్తు పట్టలేక దగ్గరగా వచ్చారు ఆమెను ఆపాదమస్తకం పరీక్షగా చూసి—

"అరే! నువ్వా తల్లీ! ఎప్పుడు రావడం! శేఖరం ఏడి? అందరూ కులాసాయేనా?" ఒక్కసారిగా ప్రశ్నలవర్షం కురిపించారు

జానకి నించి సమాధానం లేదు అర్ధాంగి మాత్రం రాద్ధాంతం చేస్తూ సమాధానం వెటకారంగా యిచ్చింది "ఈ ముద్దులుకూతురికి తోడుగా మరో మనిషి కూడానూ! ఎందుకు? అసలు ఏ ముఖంతో ఎవర్ని చూడ్డానికి రావాలి? ఒంటరిగానే శాశ్వతంగా వుండిపోడానికి వచ్చిందట ఎవరిక్కడ వున్నారనో! ఎవరు దీన్ని పోషిస్తారనో!"

పంతులుగారికి భార్య చిందులు అర్థం కాలేదు 'కాసేపు కూతురుకేసి, ఆమె కేసి చూశారు ఇంతకీ వీళ్ళ కోపాలు అర్థం గాక అడిగారు "అసలింతకీ ఏంజరిగిందో చెప్పకండా ఈ దుమార మేవిటే?"

ఈసారి తులసమ్మ నోటినుంచి నిప్పులు రాలాయి ఇది రాజీ వెంటనే యిల్లంతనీ నానా పాడూ చేసేస్తుందని భయపడింది తండ్రి చెయ్యి పట్టుకొని అవతల గదిలోకి తీసుకపోయింది

"అసలు విషయం ఏవిటి తల్లీ?"అనడిగా రాయన

"తర్వాత చెప్తాను వూరుకోండి నాన్నా అమ్మ సంగతి మీకు తెలిసిందే కదా"అని ఆయన్ని అక్కడే వుంచి, తిరిగి ఈ యింట్లోకి వచ్చింది

బుచ్చి లేడు! పెట్టిన అన్నమంతా విస్తట్లో అలానే వుండిపోయింది తల్లి చిరాకు, కోపం యింకా ఉపశమించలేదు బుచ్చిని తలచుకోనేసరికి జానకికి కళ్ళనిళ్లు తిరిగాయి కోపంగా తల్లిదగ్గరకు వచ్చింది

"సరా! నీ కడుపు నిండిపోయింది దమ్మా?— భోజనం పెట్టి ఎదురుగా నానా మాటలూ అంటె యిహ వాళ్ళకా ముద్ద ఏం సయిస్తుంది?"


"సయించడమా? నా కూతురు గొంతుక పిసికి, నా గుండెల్లో ఆరని చిచ్చు పెట్టిన అతగాణ్ణి"

"సరేలేమ్మా, చాల గొప్పపని చేశావ్ క ఇందులో అసలు విషయాన్ని తెలుసుకోకండా నీయిష్టం వచ్చినట్టు కోపంతో వున్న వాళ్ల మీద విరుచుకుపడుతున్నావ్ అసలిందులో బుచ్చిదేం తప్పుంది? ఆ కొంపలో యిహ వుండలేక నా మటుకి నేను వచ్చేశాను గాని—"

కూతురు కంఠంలో వణుకు వినేసరికి, యింకా తులసమ్మనోటినించి రాలవలసిన పిడుగులు అలా నేచల్లబడిపోయాయి. ఈసారి తలతిప్పి కూతురిని మందలిస్తున్నట్టు అంది·

"నువ్వు అసలు మర్మం తెలుసుకోలేక అపోహ పడుతున్నావమ్మా ఆవాళ ఈ సంబంధం తీసుకవచ్చినపుడే నేను చెప్పాను కాని అతగాడి మాట ఎదిరిస్తామా అనే పంతంకొద్దీ ఆ గోతిలో నిన్ను తోసేశాడు నీమీద అతనికి కొద్దిగానైనా ప్రేమ వుండి వున్నట్టయితే, ఈ విషయమే ఆలోచించు కట్నం దగ్గర వచ్చిన పేచీకి రాజీపడి తల ఒంచుకొంటాడా?"

ఉండగా వుండగా తల్లిస్వరం హెచ్చిపోతోంది తను ఈ సమయంలో ఏం చెప్పినా తల్లి సరిగా వినిపించుకోదు అవ



న్నగారి మనస్సుకూడా కలత చెందు తుందని తల్లి చేతులు పట్టుకొని "పోనీ, కాసేపు వూరుకోమ్మా ఈ విషయాలన్నీ చెప్పి నాన్నగారిని బాధించొద్దు" అంటూ లోపలికి తీసుకపోయింది

చీకటి పడింది ఎవరిమటుకు వాళ్ళు భోజనాలు చేసి పక్కలు వేసుకొన్నారు పదకొండు వేశారు ఒకొక్కరు నిద్రా ముద్రితు లవుతున్నారు కన్ను యిలా మూయకండా సతమతమవుతున్న జీవి ఒక్క జానకి మాత్రమే ఇంకా బుచ్చి రాలేదు ఎక్కడికి వెళ్ళిందీ అంతుచిక్కటం లేదు ఆఫీసునించి వచ్చి విస్తరిముందు యిలా కూచోనేసరికి, తనెంతో మునిగిపోతు న్నట్టు కంట తడి పెట్టుకొంది అది చూసి అమ్మ మరింత రెచ్చిపోయింది అసలే బుచ్చి మనస్సు కోమలమైంది ఈ మాట లకి పూర్తిగా వికలమై, ఆకలితోనే లేచి వెళ్లిపోయాడు

ఆలోచించే కొద్దీ జానకిమనస్సు తన బాల్యజీవితంకేసి పోతోంది అప్పుడు బుచ్చి, తను ఒక్క కడుపున పుట్టినట్టే తిరిగేవారు తనకీ బుచ్చికీ ఎనిమిదేళ్లు తేడా అతనికి కొంచెం వూహ తెలుస్తున్న సమయానే తల్లి పోయింది తల్లి పోవడం అతనికి బాగా తెలుసు నాన్నగారు రెండో పెళ్లి చేసుకొన్నారు ఈ కొత్తగా వచ్చిన స్త్రీని అప్పటికే తన తల్లి కాదని తెలుసుకొనే వయస్సులోకి వచ్చేశాడు బుచ్చి అమ్మా అని పిలవడానికి సంకో చించేవాడు పిన్నీ అని అప్పుడప్పుడు పిలచేవాడు తను స్కూల్ ఫైనల్ పాసయేసరికి వయస్సు పదిహేను సంవత్స రాలు

ఇంతలో అడుగులచప్పుడు వినిపించింది కళ్లు పెద్దవిచేసి చూసింది బుచ్చి మాటాడ కండా లోపలికి వెళ్లిపోయాడు జానకి పరుపుమీంచి లేచి తనూ లోపలికి వెళ్లింది కాని ఏమీ మాటాడలేక అతని వెనుకనే వుండిపోయింది చివరికి ధైర్యం చేసి—

"భోంచెయ్యకండా వెళ్లిపోయావ్!" అంది

బుచ్చి మాటాడలేదు

"నీకోసం పాలుంచాను అవి కాస్త"

"వద్దు"

జానకి ఆగిపోయింది క్షణంసేపు నిశ్శ బ్దంగా వుండి, ఒక గుటకవేసి మెల్లగా అంది

"కోపమా బుచ్చి?"

"కోపం ఎందుకు?"

"ఇందాక అమ్మ ఏదో అందని"

ఆమె మాట పూర్తి గాకండానే బుచ్చి వెనక్కి గిరుక్కున తిరిగాడు ఏదో అనా లని నోరు తెరిచాడు గాని, మాటలు నోటి నుంచి పెగల్లేదు జానకే అంది

"బుచ్చి! అమ్మసంగతి నీకు తెలియంది కాదు అప్పటికేదో పిచ్చిగా మాటాడు తుంది గాని, దాని మనస్సులో ఎలాంటి కోపమూ వుండదు సాయంకాలం ఆత్రుత కొద్దీ ఏదో అనేసింది—కాని నా బాధ తనకేం తెలుసు? అది పట్టుకొని పెట్టిన అన్నాన్ని అలానే వదిలి లేచిపోయావ్!"

బుచ్చి ముఖం వివర్ణమైపోయింది సగం మాటల్ని మింగేస్తూ—"అదికాదు జానకి'

"అదీ కాదు యిదీ కాదు ముందా పాలు తాగు"

కాదనలేకపోయాడు జానకి గ్లాసులో పాలు తెచ్చియిచ్చింది మెల్లగా చెయి చాచి గ్లాసు అందుకొని జానకి కేసి చూశాడు మరి ఆ దృష్టిలో ఏం విద్యుత్తు ప్రసరించిందో, గడగడ తాగేశాడు ఖాళీ గ్లాసు తీసుకొంది జానకి అక్కణ్ణించి గ్లాసు తీసుకొని వెళ్లిపోతుందని ఆశించాడు గాని ఆమె అలానే వుండిపోయింది చాల సేపటివరకూ యిద్దరిమధ్యా నిశ్శబ్దమే నిరం కుశపరిపాలన చేసింది డ్రాయరు వాను కొని జానకి, కుర్చీమీద కూచొని బుచ్చి మూగప్రతిమల్లా వుండిపోయారు చివరికి జానకి ఒక నిట్టూర్పు విడచి అంది

"ఇందులో నీ తప్పు వుందని నేను అన లేను బుచ్చీ శేఖరం నీ స్నేహితుడని, ఏవో కొన్ని ఉన్నతభావాలు వున్నవని, నువ్వు ఆవాళ నాతో మాటల సందర్భాన చెప్పావు చదువుకొన్న దానననీ, నామీద నీకున్న ప్రేమవల్ల అతన్ని పెళ్లాడితే నిజ మైన సుఖం నాకు లభిస్తుందనీ అన్నావ్ అప్పటికి నాకు పెళ్లిళ్ళమీద ఎలాంటి అభి ప్రాయలూ లేవు కనీసం ఆయన్నైనా నేను చూసి ఎరగను ఎంత చదువుకొన్నప్పటికీ నా పెళ్లిమాటలు మాత్రం తల్లిదండ్రుల్లోనే జరిగి, నిశ్చయమైపోయాయి అమ్మ ఏదో ఆటంకపరచానంటుందిగాని నాకు నమ్మకం లేదు చివరికి అందరిలానే పెళ్ళయింది అత్తవారింట్లో అడుగు పెట్టాను ఒక ఏడాది వరకూ నాకు ఎలాంటి విరక్తి పుట్ట లేదు తర్వాతే ప్రతీ విషయం నన్ను బాధించ మొదలుపెట్టింది

జానకి ఆగింది చేతిలో గ్లాసు బరువుగా తోచిందో లేక మాటలురాక యధాలాపంగా ఆ గ్లాసుకేసి చూసిందో-దాన్ని డ్రాయరు మీద వుంచి గడియసేపు దాన్నే చూస్తూ వుండిపోయింది తర్వాత ఒక నిట్టూర్పు విడుస్తూ అంది

"శేఖరం వ్యక్తిగతంగా చాలగొప్పవాడే ఉన్నతభావాలు కలవాడే కాని ఆయ నలో సాహసం లేదు ప్రతి చిన్న విష యానికి కోపిష్టి ఐపోతాడు దాంతో ఎక్కడ "వీక్ పాయింట్" వుంటుందో అక్కడ తన అక్కసుని తీర్చుకొంటాడు ఆ సమయంలో తను మనిషిననే ఇంగిత జ్ఞానం లేకండా పశువులా ప్రవర్తిస్తాడు అప్పుడే అగ్గికి ఆజ్యం తోడవుతుంది"

బుచ్చిబాబు నోటమాటలేదు ఆమెకేసి చూస్తూ వుండిపోయాడు విషయాన్ని అవ గాహన చేసుకోవాలని తాపత్రయపడు తున్నాడు గాని, భావోద్వేగం మాత్రం మనఃశక్తుల్ని విసిరికొడుతోంది

"నేనూ చదువుకొన్నదాన్నే నన్ను స్కూళ్ళకి పంపి, బయట మనుష్యుల్ని, ప్రదేశాలని కాస్తో కూస్తో అర్థం చేసుకొ నేంత జ్ఞానాన్ని నాకిచ్చారు కాని మగ వాళ్లు ఎంతచదువుకున్నా, ఆడది వంటింటి కుందేలనే భావంతోనే "ట్రీట్" చేస్తు న్నారు"

జానకి కళ్లు తుడుచుకొని మళ్లా ప్రారం భించింది

"ఇలాంటి పరిస్థితుల్లో నాన్నగారు నన్ను ఎందుకు చదివించాలో! ఎలాంటి జ్ఞానం లేకండ, పాకీవాళ్లలా, బురద పందుల్లా నన్నూ పరదాల వెనక వంట లక్కలా పెంచివుంటే—ఈ వాతావర ణాల్లో పెరిగే పురుషులకి అడుగులకి మడుగు లొత్తుతూ 'ఇల్లాలు' జీవితాన్ని గడిపి వుండేదాన్ని—"

ఈ కటువైన పదజాలాన్ని బుచ్చి విన లేక "జానకీ" అంటూ వారించాడు

(47-వ పేజీ చూడండి)


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాట లాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాల పురం, తూ. గోదావరి

## నపుంసకతైలం

అంగ, నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది

1 సీసా రూ 10/కల్లార్గ్ వి పి రూ 1-0-0

ఆర్డరుతో రు 1/- పంపవలెను

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్

# అపశ్రుతి

(25-వ, పేజీ తరువాయి)

"కాదంటావా బుచ్చీ? కాయితాల మీద కనబరచుకొనే సుభాషితాలని మన బతుకులమీద ప్రయోగించుకోలేం శేఖరం గొప్పఆదర్శాలు గల వ్యక్తే. ఇతరుల్ని ఆదేశిస్తూ వెలుగులోకి పొమ్మంటాడు కాని తన యింట్లో మాత్రం తన చేతులతోనే కారుచీకట్లని విధిస్తాడు"

విషయాన్ని కొద్దిగా అర్థం చేసుకోగలిగాడు ఒక క్షణం నిశ్శబ్దంగా వుండి తర్వాత—అసలు విషయాలు విపులంగా తెలుసుకోవాలనే కాంక్షకొద్దీ అడిగాడు

"అసలు జరిగిన సంగతేవిటి జానకీ?"

ఇంకా వూహించలేదూ? శేఖరం మన స్వంతా చీకటి గుహ. పైకి గంభీరంగా వుండాలని ప్రయత్నిస్తాడు అందుకు తోడు, నేను కాస్త మంచిబట్టలు కట్టుకొని అలా ఒక్కర్తెనూ షికారుకి వెళ్లితే అత్త అనుమానాలు, మాటకిమాటంటే మామగారి తిట్లు అప్పుడే శేఖరం మనిషినని మరచి పశువులా ప్రవర్తిస్తాడు "

బుచ్చి పెదవులు వొణికాయి "శేఖరం చెయ్యి చేసుకొంటాడా ?"

"కాదు చింతరువ్వలు వుపయోగిస్తాడు "

"హాఁ!"

"అవును బుచ్చి నేనా హింసలు సహించలేకపోయాను స్కూల్లో చదువుకోవడంవల్ల కాస్తగా తలెత్తిన నా మానసత్వం ఎదురు తిరిగింది ఎదిరించాను ఒక రోజు పర్యవసానం యింట్లో అందరూ నన్ను కుక్కలా బాధించారు"అంటూ ముఖాన్ని చేతుల్లో దాచుకొని ఏడుస్తుంది

బుచ్చి నోట మాటలేదు కోపంతో వళ్ళంతా వణికింది శ్వాస తీవ్రమయింది

జానకి కళ్లు తుడుచుకొని మళ్లా ప్రారంభించింది:

"అంట్లు తోమడం దగరనించి, కాళ్లు పిసకడం వరకు నాదేనట! తీరుబడి చేసుకొని ఎప్పుడైనా పుస్తకంవిప్పితే, అనూయో లేక కోపమో అత్త ఏదో ఒక పని పురమాయించేది వచ్చినట్టు నోరు నొక్కుకొని చేసేదాన్ని కాని రాత్రి పదింటి వరకూ "ఒకటే పనైతే ఇక నేను మాత్రం మనిషిని కాను ?"

"శేఖరం యివన్నీ చూస్తూ వూరుకొనేవాడా ?"

"హాఁ! ఒక రోజున చెప్పాను—అతని దగ్గర నాకున్న చనువునుబట్టి తల్లిని కోప్పడ్డాడు మర్నాడు మళ్లా చెప్పాన ఈసారి తల్లిని ఏమన్నా అన్నాడో లేదో తెలీదు మూడోసారి చెప్పేసరికి యింతెత్తున లేచాడు తర్వాత నేను చెప్పనూ లేదు, అతను నా కష్టసుఖాలని అడగనూ లేదు కాని తల ఒంచేకొద్దీ తిట్టనారంభించారు ఇక సహించలేక ఒకరోజున చెయ్యెత్తాను వెంటనే ఫలితం కనిపించింది "

జానకి కన్నీళ్లు తుడుచుకొని మళ్లా అంది

"అక్కడికి వెళ్లిన తర్వాత సినిమామాటే మరచిపోయాను ఒకవేళ వెళ్లినా నన్ను ఆడవాళ్ళల్లో కూచోమనేవారు భర్త్వ లేదు సినిమాల్లో గూడ మన దేశంలో ప్రత్యేక పరదాలుంటాయి-దానికొక్కడు నేననేది నేను గూడ ఆయనలానే స్పెషల్ క్లాసులో మగవాళ్ళతో ఎందుకూర్చోగూడదు? కూచున్నంతలో ఆ పక్కమనిషి మీద అమాంతంగా ప్రేమపుట్టుకొచ్చేస్తుందా?నీతో నేను ఎన్నిసార్లు సినిమాకి రాలేదు? అదంతా ఆయనలో వున్న చీకటి ఆడదానిమీద ఆయనకున్న చిన్నచూపు "

అని క్షణం ఆగి అంది

"బుచ్చీ! పిల్లలు కలక్కపోవడం నా తప్పే? చెప్పు? నీ దగ్గర నాకున్న చనువుని బట్టి అడుగుతున్నాను ఏ చిన్న వంక దొరికినా యిరుగు పొరుగుల వాళ్ళతో గొడ్రాలుముండని తిట్టి శపించేది ఊరందరికీ లోకువ చేసేశారు నేను బయటికివస్తే చాలు ఆ యిల్లాళ్లు మూతులమీద మూతులు పెట్టుకొని 'దొరసాని'అంటూ నవ్వేవారు. నేను నిలువునా కూలిపోయేదాన్ని "

"ఇందులో చెప్పేవాళ్ళు వినేవాళ్లు ఎలాంటి అనుభూతుల్ని పొందుతారోగాని ఊసులు అనేసరికి పదిమంది యిల్లాళ్లు మా గుమ్మం మీదికి చేరిపోయేవారు యజమానులే లోకువిస్తే, ఈ ఆడవాళ్లు లోకువ చెయ్యడం ఏం కొనుక్కరావాలా ? తమ చిత్తం వచ్చినట్టు మాటాడేవారు

"నేను చదువుకొనేప్పుడు, ఈ వీధిలో అలాంటి ఆడవాళ్ళ కబుర్లు వింటూ—వాళ్లని నయాన ఒక దారికి తీసుకవస్తే, ఈ "స్లాండల్స్" మాట్లాడం మానేస్తారని అనుకొనేదాన్ని దాన్నిబట్టి ఆడదానికి ఒక విధమైన వ్యక్తిత్వం వస్తుందని కాని అవన్నీ అనుభవంతో అసాధ్యాలే అని తెలుసుకున్నాను ఆడదాన్ని చెరుకుగడలా మెషీన్లలో పెట్టి రసం పిండి, పిప్పి చేసి దాంతోనే కాల్చి నాశనం చేసేస్తారు ఆడదానికి స్థానం లేదు దానికి అగిచేం


కేవలము పెద్దవారికి మాత్రమే

భారతదేశపు సుప్రసిద్ధ సంపాదకుడు

ఏ. డి. సభాపతిగారు

ఇపుడు అద్భుతమైన పుస్తకమును సమర్పిస్తున్నారు

★

కామలీల

జీవిత యదార్థవిషయములను, రహస్యములను వెల్లడించు పుస్తకము.

★

64 పడకటింటి ఫోటోలు

ఖరీదు రు 7/- సొమ్ము మనీయార్డరుద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపండి

వివరములకు:

ఏ. డి. సభాపతి

175 లాయడ్సురోడ్డు : : మద్రాసు - 4

దుకు గొంతుక లేదు అరిస్తే కొక్కుస్తున్నారు"అంటూ ఏడ్చింది

బుచ్చికి గూడ కళ్ళనీళ్ళ పర్యంతం వచ్చింది మెల్లగా అన్నాడు "జానకి నిన్ను ఆ నరకంలోకి నిజంగా నేనే తోసేశాను"

"పర్యవసానాలు యిలా అవుతాయని నువ్వుమాత్రం కల గన్నావా బుచ్చి"

"నీ జీవితాన్ని నిజంగా నేనే అగ్గిపాలు చేసేశాను"

"అదుగో మళ్లాఅలా కష్టంగా అంటావ్! ఇందులో నీ తప్పేముంది? శేఖరంలో నీకు కనిపించిన సుగుణాలనిబట్టి నువ్వలా చేశావ్ అసలు శేఖరం స్వతఃగొప్పవాడే కాని తలిదండ్రుల మాటలు విని రెచ్చిపోయేవాడు నేనా బాధలు పడలేకపోయాను"

"ఆయితే."

"అయితే లేదు, గియితే లేదు నేనిక ఆ గడప తొక్కను, శేఖరం ముఖం చూడను అతను సహజంగా గొప్పవాడే గాని, యితర్ల మాటలకి లొంగిపోతే మనిషిగా పుట్టెందుకు? అలాంటి దుర్బలుడుతో కాపురం చేసేకంటె జీవితాన్ని యిలా గడుపుకోంటే నయం"

"జానకి!"

"అవును బుచ్చి, విడాకుల దావా వేయడానికే వచ్చేశాను"

బుచ్చి నోట మాట లేదు స్తంభించిపోయాడు

"అవును బుచ్చి, ఆ మాట అంటూనే తిరిగి వచ్చేశాను"అని తల దింపుకొని మెల్లగా అంది "నేను కాలేజీలో జేరతాను బుచ్చీ తర్వాత నా మటుకి నేను పని చేసుకొని బ్రతుకుతాను ఇక ఎవరికీ నేను లెఖ్ఖ చేయను—నా బ్రతుకు ఎలానూ నాశనమై పోయింది మన దేశంలో స్త్రీని, ఈ కుస్లమనుష్యులు తయారు చేసిన శాస్త్రాలు,నియమాలు, ధర్మాలు ఆర్థికంగా, సాంఘికంగా, చివరికి నైతికంగా అబలగా చేసి పారేశాయి ఆ స్త్రీయే ఎదిరించి ఎందుకిలా చేశారు బాబూ? అని అడిగితే ఆమెని నీతిలేని కులటగా బహిష్కరిస్తారు"


గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.


పొగలు కక్కుతూ, కోపంతో దహించుకుపోతున్న జానకి కళ్ళల్లోకి చూడటానికి బుచ్చి ధైర్యం చేయలేక పోయాడు క్షణంలో వళ్ళంతా చమట పట్టింది

"బుచ్చీ! నేను విడాకులిచ్చి నీయింట్లో వుంటె నన్ను యింతకుముందులా ప్రేమించగలవా?"అంది దిగజారిపోతున్న స్వరంతో

ఈ స్వరం బుచ్చిహృదయంలో కరుణారసాన్ని కలత చేసింది విరజిమ్మిన దయారసం కళ్ళల్లో ప్రతిఫలించింది

జానకీ! ఏమిటా పిచ్చిమాటలు?"

"అవును బుచ్చి, నాకింకా సరిగా యిరవై యేళ్ళన్నా నిండలేదు అంతలోనే భర్తతో తెగతెంపులు చేసుకొని వచ్చేశాను విడాకు లిచ్చిన ఆడదానిమీద తలిదండ్రులకే అసహ్యం అలాంటిది మిగతావాళ్ళకి ఏం ప్రేమ వుంటుంది?"

పోనీ బుచ్చీ, వీళ్లని ఎదిరిస్తాను నాలాంటి పదిమందికి పాఠాలు నేర్పిస్తాను స్త్రీ "ఇల్లాలు" కాదని, అదీ సహజమైన మనిషని నిరూపిస్తాను ఇన్నేళ్ళ బానిసత్వంలో నలిగిపోయిన మన ప్రజల మెదళ్లు మరో మూడు తరాలకి గాని స్త్రీని కాస్త గుర్తించలేవు నేనప్పటికి వుండను నాలాంటి వేలమంది పోతారు"

అని బుచ్చి దగ్గరగా వచ్చి అంది

"బుచ్చీ! నువ్వు బి ఏ వరకూ చదువుకొన్నావ్ నీకు మన సమాజంతో ప్రత్యక్ష అనుభవం లేకపోయినా, పుస్తకాలు చదివైనా కాస్త తెలుసుకొన్నావ్ రేపు నీకు పెళ్లి అవుతుంది ఆ వచ్చే అమ్మాయినైనా నిష్కల్మషంగా ప్రేమించు మనసులో చీకటి, నాలికమీద వెలుగుగా మాటాడవద్దు పరిస్థితులు, వాతావరణం నేర్పించిన సంకుచిత దృష్టిని నీ ఇంగితజ్ఞానంతో చంపుకొని ఆ వచ్చే భార్యని 'ఇల్లాలు'గా గాకండా, నీ 'ఆలు'గా ప్రేమించు నీలాంటి యువకులు ఆడదాన్ని గౌరవించడం నేర్చుకుంటే, వచ్చే తరానికైనా మనకీ భావదాస్యం వొదిలిపోతుంది" అంటూ గ్లాసు తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది

బుచ్చి జానకిని పిలచాడుగాని, అవి పైకి పెగల్లేదు అలాగే నిలబడి పోయాడు మనస్సులో కలతలు ప్రారంభమయ్యాయి ఆ గుండెదడ, ఆ రక్తోద్వేగం—తమాయించి ఆలోచించుకొనేందుకు గూడ ఆస్కారాన్ని కలుగనివ్వటంలేదు

అంతలో జానకి తిరిగి తలుపు వేసుకొని వచ్చింది బుచ్చి ఈసారి పిలచాడు జానకి ఆగి ఏమిటన్నట్టు చూసింది

"రే పొద్దుట పాసింజరులో విశాఖపట్నం వెళతాను"

"ఎందుకు?" అని ఛప్పున బుచ్చికేసి తిరిగి అడిగింది "రాజీ కుదర్చడానికా?"

బుచ్చిబాబు మాటలు తడబడ్డాయి

"అడుగుతాను శేఖరాన్ని ఈ విషయం గురించివాడికి బుద్ధొచ్చేట్టు నాలుగు చీవాట్లు పెడతాను లొంగితే సరేసరి-లొంగకపోతే"

"బుచ్చీ! అనవసరశ్రమ నీకెందుకూ? ఆయన లొంగావద్దు చెయ్యావద్దు నేనిక ఆ గడప తొక్కనని ఒట్టేసుకొన్నాను ఆయనతో నాకు తెగతెంపు లయ్యాయి" అని గిరుక్కున తిరిగి బయటకి వెళ్లిపోయింది

ఇక యిప్పుడు అడిగి లాభం లేదనుకొన్నాడు పాసింజరు ప్రొద్దుట నాలుగింటికి వస్తుంది ఎవరికీ చెప్పకండా త్వరగా లేచి బండికి వెళ్లిపోవాలనుకొన్నాడు ఆ నిశ్చయంతోనే బయటకొచ్చి మంచం మీద మేనువాల్చాడు

కళ్లు మూతలు పడలేదు అప్పుడే పన్నెండు గంటలూ వినిపించాయి నిద్ర లేచి పోయిందేమో ననుకొన్నాడు ఆవులించి బలవంతాన కళ్లుమూశాడు మళ్ళా ఆలోచనలు వెనక్కి పరుగెత్తాయి శేఖరం తనతో చదువుకునేప్పుడు నిజంగా చాల అమాయకుడులా అగుపించేవాడు వాడిలో తనకి నచ్చింది నిష్పక్షపాతబుద్ధి, సమభావం కాని వాడే ఈనాడు యిలా మారిపోతాడని తను కలలోనైనా వూహించలేక పోయాడు

తొలికోడి కూసేసరికి తుళుక్కుపడి కళ్లు విప్పాడు కళ్లు మండాయి ఇంతా చేస్తే, తను ఒక్క రెండుగంటలే కళ్లు మూశాడు! పక్కమీంచి లేచాడు లోపలికి వెళ్ళి సంచిలో రెండుజతల బట్టలు తీసుకొన్నాడు గాని, మళ్ళీ ఏమనుకొన్నాడో సంచి వొదిలి బట్టలు మార్చుకొని బయటకి వచ్చాడు

"ఎక్కడికి?" వెనకనించి వచ్చిన ప్రశ్నకి బుచ్చి తలతిప్పి చూశాడు వెంటనే మాటలు రాలేదు చివరిక్కి అన్నాడు

"విశాఖపట్నం వెళుతున్నాను నాన్నతో, అమ్మతో చెప్పు" అని మెట్లు దిగి వేగుచుక్క తూర్పుమసగ వెలుగులో కలసిపోయాడు (ఇంకా వుంది)

Edited, Prtined & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.

పెద్దకథ

# అహో శ్రీ భౌళ్ళి

శ్రీ యన్ ఆర్ నంది

(గత సంచిక తరువాయి)

## 2

వాల్తేరు ప్లాట్ ఫారం మీద శేఖరం కనిపించాడు మొదట అవునా, కాదా అని అనుమానించాడు బుచ్చిబాబు చాల వోల్లు చేసేశాడు ముఖం గూడ బండవారింది నడకని బట్టి ఆనవాలుకట్టి పలక రిే పడ్డాడు

బుక్ స్టాల్ దగ్గర ఎవరో స్నేహితులు తారసిల్లితే వాళ్ళని పలకరించి మాటల్లో పడ్డాడు శేఖరం ఆ సమయంలో వాణ్ణి పిలవటం బాగోదని బుచ్చి అక్కడే నిలబడి పోయాడు కాని ఎంతకీ వాళ్ళ సంభాషణలు తెగకపోవటంతో తన్ని చూసైనా ఆగుతాడని దగ్గరగా వచ్చాడు

"శేఖరం"

శేఖరం తలతిప్పి బుచ్చికేసి చూశాడు బుచ్చి చిరునవ్వు నవ్వుతూ-యిప్పుడే వచ్చాన్రా-అని చెప్పాలని నోరు తెరచాడు గాని, శేఖరం వెంటనే తలతిప్పించుకోవడంతో ఆగిపోయాడు ఈ ప్రవర్తనకి బుచ్చి సిగ్గుతో ఆపాదమస్తకం కంపించిపోయాడు అయినా రెండోసారిపిలచాడు ఈ సారి శేఖరం స్నేహితులకి గుడ్-బై చెప్పి బుచ్చికేసి చూశాడు

"మరచిపోయావురా నన్ను?" అన్నాడు బుచ్చి ఆ చిరునవ్వుతోనే

"అబ్బే నిన్ను మరచిపోతానా? అందులోనూ స్నేహితుడివల్లా, కావలసిందికూడా నిన్ను చూసి చాన్నాళ్ళైంది — బాగా మరదివైపోచొన్నావ్!"

ఈ వెటకారాన్ని బుచ్చి సహించలేకపోయాడు శేఖరం కేసి ఒకసారి తీక్షణంగా చూశాడు అయినా కోపాన్నంతనీ దిగమింగుకొంటూ అన్నాడు "అందుకే వచ్చానురా. లేకపోతే నీ స్నేహాన్ని చూసి కాదు"

"సరే దూరావుగా తనివితీరా ఇక కుళ్ళిపో"

ఇక యిక్కడ మాటాడేందుకు సమయం కాదని బుచ్చి తన్ని సంబాళించుకొని "సరేలే యింటికి రా" అన్నాడు

ఏమనుకొన్నాడో శేఖరం బుచ్చిని అనుసరించాడు దారి పొడుగునా వాళ్ళిద్దరూ ఎడం ఎడంగానే మూగజీవాల్లా నడిచారు చివరికి మొట్టమొదట సారిగా బుచ్చే పలకరించాడు

"ఆఫీసుకి సెలవా?"

"ఊఁ"

అంతే! తర్వాత యిద్దరూ ఏం మాటాడుకోలేదు నిశ్శబ్దంగా అడుగులేసుకొంటూ అరగంట నడిచారు

ఇల్లు చేరుకోగానే శేఖరం చరచర లోపలికి వెళ్ళిపోయాడు బుచ్చి రెండు మెట్లు ఎక్కి అలానే వుండిపోయాడు లోపలనించి ఎలాంటి ఆహ్వానంగాని, ఆదరణగాని వచ్చే ఆస్కారం కనిపించలేదు ఉద్రేకించిపోతున్న మనస్సుని అదుపులోకి పెట్టుకోడానికి చాల ప్రయత్నించాడు

ఇంతలో ఎక్కణ్ణించో కౌమారకుమ్మ వచ్చింది మెట్లమీద నిలబడ్డ మనిషిని సమీపించి గడియసేపు అలానే చూస్తూ వుండిపోయింది తర్వాత ఒక ఛీత్కారం చేస్తూ, సెగుకక్కుతూ లోపలికి పోయింది బుచ్చి ఈ పరాభవాన్ని సహించలేకపోయాడు. కాని తనెందు కొచ్చాడిక్కడికి జానకి = ? కోపాలతో, ఆగ్రహాలతో నిలుస్తుం సరికి సరిగా మాటాడితే సంధి ఎలా పొసగుతుంది? ఇవన్నీ జ్ఞాపకం వచ్చేసరికి చల్లబడిపోయాడు ఇంతలో మామగారు వచ్చారు. చుట్టాన్ని ఎగాదిగా చూశారు బుచ్చి వెనక్కి తిరిగి చిరునవ్వుతో ఆయనకి నమస్కారం చేశాడు

ఆయన నమస్కారం అందుకుంటూనే "మీ చెల్లెలు సుఖంగా చేరిందటోయ్ బుచ్చి?" అనడిగారు

ఈ ప్రశ్నలో ధ్వనించిన హేళన, హాస్యం, కరకుదనం బుచ్చి గుండెల్లో శూలంలా తగిలాయి గుడ్లప్పగించి ఆయనకేసి చూస్తూ వుండి పోయాడు

"అదేవిటోయ్, అలా చూస్తావ్? మీ చెల్లెలు మీ వూరు చేరలేదా?"

సమాధానం చెబితే నేగాని అతకనట్టుంది. బుచ్చి తల వూపాడు

అంగ కాయన చిన్న మందహాసం చేసి "ఎందుకు చెరగు? ఏమన్నా చిన్నదా, చిటకదా? ఇలా వదిలేస్తే అలా మా గుమాటల్తో ప్రపంచాన్నంతనీ మధ్యపిచేస్తుంది" ఇంకా ఏవి లేవిటో అనేస్తున్నారాయన బుచ్చి ఆ వాక్ప్రవంతికి అడ్డపడ్డాడు.

"పెద్దవాళ్ళు మీరు గూడ అలా అంటే-"

అతని మాటలు పూర్తి కాలేదు మామగారి నకిలీ నవ్వులో కలసిపోయాయి

"ఏవిటన్నావ్? పెద్దమనిషినా? హహహ్హా ఇంత కాలానికి నీ ఒక్కడి నోటినించి విన్నాను" అంటూ, పక్కింటి నారాయణమూర్తి ఈ నవ్వు చూసి దగ్గరకి




రాబోయేసరికి ఆయన్ని ఉద్దేశించి అన్నారు "విన్నావటోయ్ నారాయణా! నేను పెద్ద మనిషినట-పెద్దమనిషి అయ్యిండి గూడ, ఆ 'చిన్నపిల్ల'ని దుయ్యబట్టడం నా పెద్దతనానికి మచ్చట"

"నే నెందుకలా అంటానండీ? కలతలు కలహాలు మన ఒక్కరింట్లోనే కాదు, అందరిళ్లలోను వుంటవి వాటిని సర్దుకొని పోతూంటె"

"దానర్థం అది కాదు?" అని నారాయణగారికేసి తిరిగి బుచ్చిని ఆయనకి పరిచయం చేస్తున్నట్టు వెటకారంగా అన్నారు "నారాయణా, యితనెవరో తెలుసా? మా కోడలు-ఎవరు? మహాజ్ఞానసంపన్నురాలని, జోళ్లు వేసుకొని యిల్లంతా తిరిగే మోడరన్ గర్ల్-ఆమె యొక్క సవతి అన్నగారు ఈయనది కొత్త కవిహృదయం లెండి మా వాడు గూడ కొత్త కవిత్వం వెలగబెడతాడుగదా-యిద్దరు కవులూ కలుసుకొని, కలుసుకొని ఊరుకొన్నారా బావమరదులయ్యారు"

"అవ్వన్నీ ఎందుకండి యిప్పుడు?" అన్నాడు బుచ్చి

"అదేవిటోయ్ అలా అంటావ్! ఇంటికొచ్చిన బంధువుని పరిచయం చెయ్యొద్దంటావా?" అని నారాయణకేసి తిరిగి-

"బావమరదు లిద్దరూ కవులు గదా-వీళ్ళ అభిప్రాయాలన్నీ ఆధునికాలట! సమాజంలో రిఫారమ్, దేశం మొత్తంమీద రివల్యూషన్ రావాలంటారు-అందుకు వీళ్ళు ఏం చేస్తారు మొదట? ఇంటగెలచి రచ్చ గెలవమన్న సామెత ప్రకారం యింటిని ముందు కాల్చేస్తున్నారు"

నారాయణమూర్తిగారు కళ్లజోళ్లు తీసుకొని చిరునవ్వుతో తుడుచుకొన్నారు బుచ్చి మాటాడలేదు మామగారు తిరిగి మొదలు పెట్టారు

"వీళ్ల అభిప్రాయాలన్నీ చాలా గమ్మత్తువి యూరోపియన్లు ఫార్కు-స్పూన్లు వాడతారని, వాటిని మనమూ ఉపయోగించాలంటారు మడి, తడి మూఢ నమ్మకాలని ఊరంతా తిరిగి ఆ మైలబట్టలతోనే భోజనాలు స్త్రీ స్వాతంత్ర్యమంటె ఆడది సిగరెట్లు గూడ కాల్చడమట!"

బుచ్చి మౌనంగా యిక వుండలేక పోయాడు

"వయస్సు మళ్లిన వాళ్ళకి, యువకులకి ఎప్పుడూ మాటల్లో పొందిక కుదరదు మీ కాలంలో, మీ అభిప్రాయాలు అప్పటి పెద్దవాళ్ళకి భిన్నాలు-అందువల్లనేమో అన్న ప్రతీ మాట మీకు అపార్థాన్నే కలిగిస్తుంది"

ఇందు కాయన నొచ్చుకో లేదు తేలికగా నవ్వేసి నారాయణతో అన్నారు

"విన్నావటోయ్ నారాయణా మనస్తత్వశాస్త్రవేత్తలు ఛప్పన్నగుండెనిపట్టి వూపేసే ఒక్క సుభాషితమే వాడతారు 'మీ కాలంలో, మీ అభిప్రాయాలు, ఆ ముసలి వాళ్ళకి రోత' అని కదూ అన్నాడు అవును నిజమే కాని అప్పుడు మేము పెద్దలంటె మన్నించే వాళ్ళం పెద్దలంటె మాకు ఎంతో భయభక్తులు మరి యిప్పటి వాళ్ళల్లో కిమహా పెడసరం, నిర్లక్ష్యం మాట చెబితే 'ముసలి చాదస' అని ముఖం మీదే వుమ్మేస్తారు"

నారాయణ నవ్వుకొన్నారు ఆయన స్కూల్ మాష్టరు గాబట్టి ఈ ముసలి సైజానికి, ఆ యువక సైజానికి అంతరాన్ని సునిశితంగా అర్థం చేసుకోగలరు ఇందులో ఎవరికి ఎవరూ తీసిపోరు దాని కథేరగ! ఈ భూమి పుట్టిందగ్గర్నుంచి చూస్తున్నాం గదా, మనిషి ఈ కోణం నించి అనుభవించి, ఆ కోణం నించి పూర్తిగా మరచిపోతాడు యువకుడూ, వయసు మళ్లితే పిన్నల్ని అలానే మందలిస్తాడు-నారాయణ అందుకే చిరునవ్వు నవ్వుకొన్నాడు

ఇంతలో కామాక్షమ్మ లోపలనించి వచ్చింది ఈ మనుష్యులందరు అక్కడ లేనట్టే భర్త నుద్దేశించి "మీరు లోపలి కొచ్చి, మడి కట్టుకొని హోమం చెయ్యండి" అంది

మామగారు నవ్వి భార్యకేసి చూశారు "ఎవరొచ్చారో చూశావటే?"

కామాక్షమ్మ మాటాడలేదు.

"మీ కోడలు అన్నగారే, అన్నగారు" అన్నారు వెటకారంగా, బుచ్చిని చూపిస్తూ

కామాక్షమ్మ మాటకి మాట అందించింది "నా కేం కళ్లు లేవనుకొన్నారా?"

"మరి పలకరించవేం?"

"పలకరించారుగా- ముఖానికి సిగ్గు లేకండా"

"హారి! ఎంత బరువైన పదాన్ని వాడావ్! రాక రాక కోడలు అన్నగారొస్తే అదేనటే మర్యాద?"

"అయితే ఏం చెయ్యమంటారు? వేడనీళ్లు తీసుకొని నివాళి పట్టమంటారా?"

కోపంతో సహించుకపోతున్న బుచ్చికి మాటలు అంకుశాల్లా తగిలాయి ప్రతీ రక్తకణం పౌరుషంతో, పరాభవంతో పొంగి నరనాళాలని బద్దలు గొట్టాయి అయినా ఉద్రేకాన్ని అణచుకొంటూ అన్నాడు:

"అవునండి, అదొక్కటే మిగిలిపోయిందని వచ్చాను"

కామాక్షమ్మకి కావలసిన పాయింటు దొరికింది ఒక్కసారిగా విరుచుకపడింది

"దాని కోసమే మేమూ చూస్తున్నాం పెద్దమనిషిని గౌరవించే విధానం అదే అని మాకూ తెలీకపోదు-ఎంత మూర్ఖులమైనా"

"అన్నీ మీకే అనుకొంటూ నా మీద తప్పు పట్టడం దేనికి?"

మామగారు నవ్వుతూ అందుకున్నారు,

"విన్నావటోయ్ నారాయణా, ఆ కవిత్వ ధోరణి"

"ఆవాళ పెళ్ళయి కోడలు గడపదాటి

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జె వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి



పడికాలు పెట్టిందంటె లక్ష్మి వచ్చిందని మురిసిపోయాను అత్తగారూ—అని నోరార పిలచినపుడు లోలోనే ఎంతో ముచ్చట పడ్డాను ఇద్దరూ సినిమాకి వెడతామంటె ఎంతో సంబరపడేదాన్ని కాని ఆ కోడలే ఏకు మేకై నా గుండెల్లో గుద్దుతుందని వూహించలేకపోయాను ”

అసలు విషయం ప్రస్తావనకు రావడంతో బుచ్చి సావధానమయ్యాడు కాని వాటిని అర్థం చేసుకొనే స్థితికి రాలేకపోయాడు

“ఈవాళ నా నోరు మూస్తారు, రేపు ఈ యింట్లో వాళ్ళందరి నాలికలు కోసేస్తారు, కాని ఎల్లుండి ఈ లోకం నోరు, కళ్ళు ఎలా మూయగలరు? ఎవరైనా గొంతెత్తి అడగరా చిత్రాంగి చిన్నెవన్నెలు?” అని క్షణం ఆగి

“ఆ భామని రోజూ చూసే నారాయణమూర్తిగారు యిక్కడే వున్నారు, ఆ పిల్ల భాగోతాలు వినే మనుషులు ఈ వీధిలోనే వున్నారు అడగవయ్యా మీ చెల్లెలి వేలావసలు?”

“నేను వాటిగురించి రాలేదు”

“మరి నన్ను తన్నడానికి వచ్చుంటావ్ లే, తన్నగలవ్! ఎందుకు? పిల్లనిచ్చుకొన్నావుగాబట్టి విడాకు లిస్తాం అని మేమంటె నువ్వు మా నోటిమీద వాతలు పెట్టించగలవ్ నేనూ సమ్మతిస్తాను కాని, లోకంలో చచ్చినా బతికినా నిలచేది ఒక్కటే ‘మాయమ్మ కామాక్షి కోడలికి గంజే పోసేదికాదు,’ అనే ‘మంచి పేరు’”

“లోకం కాదే, సమాజము, సమాజం!” అని అందుకొన్నారు మామగారు “వీళ్లు కవులు సోషల్ రిఫారమ్ రావాలని గొంతెత్తి అరుస్తారు సిగ్గూ, ఒగ్గూ స్త్రీకి వద్దని జండా లెత్తుతారు”

“అవునటే జోడుకాళ్ళతో వంటింట్లో తిరగడాలు, మగాడు లేకండా అర్ధరాత్రి వరకూ షికార్లు, ఆ వెధవ పుస్తకాలు పట్టుకొని నువ్వెంతంటె, నువ్వంత అని కట్టుకున్న మొగుణ్ణిగూడ చెంపపెట్టు పెట్టడం—అన్నీ ఆడదాని స్వతంత్రాలే—నేటికి ఈ రాణులు బయలుదేరి”

“అనెయ్యడానికేముంది, నాలికేగదా, దాన్ని ఏ విధంగా తిప్పితేమాత్రం వద్దంటుందా?” అన్నాడు బుచ్చి

కామాక్షమ్మ మరింత రెచ్చిపోయింది ఏవేవో శాపాలు పెడుతూనే “అవును మచ్చనాలికల ముండని నేనే అది మొగుణ్ణిగూడ కొట్టలేదని బుజా చేస్తే ”

లోపల్నించి పెద్ద కేక “అమ్మా” అని వినిపించింది

కామాక్షమ్మ వెనక్కి తిరిగి రెట్టిస్తూ యింకా పిడుగులు రాల్చింది “లోపల కూచోబోతే బయటికొచ్చి బావమరదితో—నీ పెళ్ళాం ఘనకార్యాలు చెప్పగూడదూ?”

“సరి యిహ వూరుకోండూ తెగతెంపులు చేసుకొని విడాకుల దావాకి ఎలానూ వెళ్లిపోయిందిగా” అన్నాడు శేఖరం లోపల్నించే

“నువ్వు మగాడివి కాదూ? బయటికొచ్చి ఆ మాటల్ని పెద్దమనుషుల ముందు అనరాదూ? ఆనాడు మొగుణ్ణి కొట్టాకొట్టింది, మేం కసురుతే ఇల్లువిడిచి బయటికొచ్చి రౌడీలా, విడాకులంటూ ”

“జుత్తు పట్టుకొని చావబాదితే, అది ఎదిరించదూ? అది మాత్రం మీలాంటి పౌరుషంగల మనిషి కాదూ?”

“ఎవరుమీదయ్యా పౌరుషం? నీ మీద నీతల్లిమీద, నీతండ్రిమీద, చూపించుకోవాలిగాని—ఎవరిమీద చూపిస్తే ఎవ రూరుకొంటారు?”

“అవును మీరు వూరుకోరు, అది సహించనూ లేదు అసలు మీరిలాంటి మూర్ఖులు, పశువులు అని తెలిసుంటె ” ఆవేశం పట్టలేక బుచ్చి అనేస్తున్నాడు వెంటనే చెంపమీద దెబ్బ తగిలింది

“ఏమిట్రా, ఫూల్ పేలుతున్నావ్?” అంటూ మీదకురికాడు శేఖరం

దగ్గరున్న నారాయణ, చుట్టూ మూగి తమాషా చూస్తున్న మనుషులు యిద్దర్నీ విడిపించారు

“మళ్ళీ నోరెత్తావా, పొలిమేర దాటకండా ముక్కలు ముక్కలు చేసేస్తాను రాస్కెల్, పశువులా? మళ్లా అను ”

బుచ్చిబాబు పరాభవంతో భూమిలోకి కూరుకుపోయాడు చెంపపెట్టు కళ్ళని దిమ్మెక్కించింది చుట్టూవున్న మనుష్యులు మాయమై పోయారు నిజంగా శేఖరమేనా కొట్టింది?

కామాక్షమ్మ ఆడవాళ్ళ సుప్రి. యింకా అరుస్తూనే వుంది

“మీరే చెప్పండమ్మా! ఈయన వచ్చి, మా చెల్లెల్ని ఎందుకు గెంటేశారని అడుగుతున్నాడు ఆవిడగార వచ్చిం దగ్గర్నుంచి మీరే చూస్తున్నారు ఆ మగవేషాలు, షికార్లు, ఎదిరింపులు, బెదిరింపులు చివరికి వాడికి కోపమొచ్చి చెయ్యి చేసుకొంటె మొగుడనే యిదిలేకండా తిరుగా కొట్టి—విడాకులంటూ పారిపోలేదూ! చెప్పండి వూరుకొంటూరేం?”

కూడిన జనంలో గుసగుసలు బయలుదేరాయి బుచ్చిబాబు యిక వాళ్ళ మాటలు, సాక్ష్యాలు వినదలచుకోలేదు

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును రు 280
మదన మంజరి ఫార్మసీ
184 చైనా బజారురోడు మద్రాసు
బెజవాడ—శ్రీనివాస మెడికల్ హాల్ పార్కు రోడు రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో మెయిన్ రోడ్డు నెల్లూరు ఆర్యన్ ఫార్మ

నపుంసకతైలం
అంగ, నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది
1 సీసా రూ 10/కర్చులు వి పి రూ 1-0-0
ఆర్డరుతో రు 1/- పంపవలెను
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్

ప్రెసిడెంట్ వనస్పతితలనూనె
ప్రెసిడెంట్ స్నో
ప్రెసిడెంట్ టాల్కం పౌడర్
సుందర నారీమణుల ఎన్నిక




తయారుచేసినది :
రతన్‌శ్ ట్రేడింగ్ కంపెనీ,
మద్రాసు 1

జానకి జీవితం ఏమయినాసరే యిహ జానకిని ఈ రాక్షసులదగ్గరికి పంపగూడదని నిశ్చయించుకొన్నాడు వెనక్కి తిరిగాడు వెళ్లేముందు శేఖరాన్ని ఉద్దేశించి

"శేఖరం! నన్ను నువ్వు బావమరదిగా కొట్టావ్—కాని స్నేహితుడుగా కొట్టలేవు మనం బావమరదులుగా విడిపోదాం, స్నేహితులుగా మాటాడుకొందాం అంగీకరిస్తే ఒక్క సలహా నీకథల్లో ఆడదాన్ని అప్సరసగా మాత్రం చిత్రించకు కథలో వాస్తవికత కుంటుపడుతుంది కలంలో కల్పిన్నీ, మనస్సు ఒప్పుకొంటేనే అచ్చులోకి దించడానికి ప్రయత్నించు, లేకపోతే అది ఆత్మవంచనే" అని తిరిగిపోయాడు

జనం గుంపులుగా చేరి గుసగుసలు ప్రారంభించారు కామాక్షమ్మ తన గొడవ మాత్రం మానలేదు రకరకాలుగా తిట్టపోస్తోంది తన వంశానికీ అది తీరని మచ్చ కలిగించిందని చివరికి ఏడ్చేసింది గూడ!

బుచ్చి ఏ ఆశతో చెల్లెలి మాటని తిరస్కరించి వచ్చాడో ఆ ఆశ నిరాశే కాదు, ఇంకెప్పటికీ అతకని తెగతెంపులుగా తయారయింది శేఖరం ఎంత మారిపోయాడు! అలా గురుసుగా ప్రవర్తిస్తాడని కలలో గూడ వూహించలేదు తనన్ని అంత మందిలో తిట్టి, కొట్టి పరాభవించినందుకు కాదు అంతగా వాపోవడం—మనుషులు గూడ భేదాభిప్రాయాల్తో, ఆవేశాలతో, కోపాలతో పశువులకంటె హీయంగా ప్రవర్తిస్తారే అని!

స్టేషన్ చేరుకొన్నాడు పొద్దుట ఎక్కడో కాస్త కాఫీ తాగాడు ఇంతవరకూ ఏంలేదు. కళ్లు తిరుగుతున్నాయి కడుపులో ఎలకలు కలవరపెట్టాయి మెల్లగా అడుగు వేసుకొంటూ హోటల్లోకి వెళ్లాడు టైం చూసుకొన్నాడు పదకొండయింది మరో గంటలో మెయిల్ వస్తుంది అంతలో కాస్త ఫలహారం తీసుకొంటె కడుపులో కలవరం తగ్గుతుందని వచ్చిన సెర్వరుకి దోసె తీసుకరమ్మని చెప్పాడు

చిరాకుగా నుదురు రాచుకొన్నాడు. జానకిని తలచుకొన్నప్పుడల్లా కళ్ళనీళ్లు తిరుగుతున్నాయి ఇరవై ఏళ్ళయినా పూర్తిగా నిండకుండా ఎన్నికష్టాల పాలయింది స్కూల్లో చదువుకు సెప్పకు, అంత చిన్నవయస్సులోనే ఆ వీధి ఆడవాళ్ళ మాటలు విని అసహ్యించుకొనేది వీళ్ళని సరైన తోవన నడిపించి, ఆ 'ఊసులు' మానేట్టు చేయలేమా అనేది తను ఏదో సమాధానం చెప్పేవాడు ఆమె ఆశేదికాదు దేశంలో సగానికి పైగా శక్తి ఎందుకూ పనికిరాకుండా పోతోందే అని వాపోయేది కాని ఆమె జ్ఞానాన్ని ఆగింపనివ్వకుండా పక్కకి తిప్పి నరకంలో తినే చేజేతులా తోసేశాగ

ఇంతలో భుజంమీద బరువుగా ఎవరిదో చెయ్యిపడింది తలెత్తి చూశాడు పరిచయమైన ముఖమే—చప్పున జ్ఞాపకం రాలేదు

"నే నేరా, అలా తేరిపార చూస్తావేం, జగన్నాధాన్ని"

"ఓహో ఆఁ ఆఁ ఆనవాలు పట్టలేకపోయానుసుమా రా కూచో ఇప్పుడేం చేస్తున్నట్టు?"

"ఇంతవరకు నిరుద్యోగినే రేపటినించి రాజమండ్రి వీరేశలింగం హైస్కూల్లో మాష్టర్నవుతాను"

"వెల్! చదువుకొన్న స్కూల్లోనే మాష్టరు వవుతున్నావ్ భేష్"

"నువ్వేం చేస్తున్నావ్?—ఏమిటో, పెద్దవాళ్ళమైన తర్వాత చిన్నప్పుడున్నంత క్లోజ్‌గా వుండలేంరా ఒకర్ని విడచి మరొకరం నార్త్, సౌత్ పోల్స్ దగ్గర కాపురాలు పెట్టినా, ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకోం"

"అప్పుడు మన సైకాలజలుగూడ మారుతయ్"

"అయితే నువ్వేమైనా పని చేస్తున్నావా లేక జర్నలిస్టుగానే"

"లేదురా, బ్యాంక్‌లో పనిచేస్తున్నానే"

"జీతం?"

"ఏదో నూట ఏభై"

"పైన కథలు రాసుకొని మిగతా పూర్తి?"

ఇద్దరూ నవ్వుకొన్నారు మళ్లా జగన్నాధమే అడిగాడు "ఇక్కడి కెందుకు వచ్చావ్?"

బుచ్చి పెదవుల్లో చిరునవ్వు అలానే మాయమై పోయింది చూస్తుండగానే ముఖం వివర్ణమై పోయింది వెంటనే సమాధానమివ్వలేదు గాని, తర్వాత మెల్లగా అన్నాడు

"మా శేఖరం యింటికి"

"ఓహో! వాడా? ఇప్పుడు బావమరది గూడ లాగుందే?"

ఇంతలో సెర్వరు ప్లేటు తీసుకొచ్చి బుచ్చి ముందు పెట్టాడు బుచ్చి స్నేహితుణ్ణి గూడ తీసుకోమన్నాడు జగన్నాధరావు ఒక 'మటన్ చాప్' ఆర్డరు చేసి యిటు బుచ్చికేసి చూశాడు అతని చూపు బుచ్చికి అర్థం కాలేదు జగన్ చిరునవ్వు నవ్వుతూ అడిగాడు

"అటంకమేమైనా వుందా?"

"ఏం?"

"నేను నాన్-బ్రాహ్మిన్‌ని కదా, అందువల మాంసం తీసుకరమ్మన్నానని"

బుచ్చి ఫక్కున నవ్వాగ "ఎందుకురా ఆటంకం? ఈమాంసం తినకపోవడం కేవలం తెలుగుబ్రాహ్మల్లోనే ఏడిసింది గాని, మన దేశంలో యితర జాతుల బ్రాహ్మలు తింటారు అయితే నన్నూ తినమంటావేమో? అది నావల్ల కాదు"

"అయిత్తే ఎంత చదివినా నీ పిచ్చి పోలేదన్నమాట?"

"పిచ్చి కాదురా, నాకు తెలీని ఒక శాసనం లోపలనించి గోలపెడుతుంది అసలు చాలవరకు యిప్పుడు యిలాంటి ఆచారాలనుగురించిమరచిపోయాం అందరం కలసి ఒక దానికోసమే గోల పెడుతున్నాం అదే కడుపుకోసం, పెదవు కోసం"

"ఆఁ, అలా అంటే జ్ఞాపక మొచ్చింది


# ఆధునిక కామశాస్త్రము

స్త్రీ పురుషులకు సంబంధించిన అనేక రహస్య విషయములు, మన ప్రాచీన కామశాస్త్రములనుండియు, పాశ్చాత్యుల కామకళా గ్రంథములనుండియు సేకరింపబడిన పలు సంగతులు తేట తెనుగున విపులీకరింపబడినవి నూతన దంపతులు చదివి అనుష్ఠింపవలసిన విషయము లనేకములు గలవు వెల 2-0-0

# ఇంగ్లీషు విద్యాబోధిని

ఒకరి సహాయ మక్కరలేకయే ఆంగ్లభాషను తేలికగ నేర్చుకొనుటకు వీలుగ వ్రాయబడినది 30 దినములలో మంచి భాషాజ్ఞానమును నేర్వవచ్చును వెల 1-0-0 ఖర్చు వేరు


సంస్కృతాంధ్ర గ్రంథము లన్నియు మావద్ద దొరకును

**ఈశ్వరి & కో**

**పోష్టుబాక్సు 189 - మద్రాసు**



# నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది హామేము, నిక్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 12 అ

పి. సి. ఏ & కంపెని "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి-నెల్లూరు జిల్లా

మొన్న ఆ వారపత్రికలో 'వేదన' అలా రాశావేం? అసలు నీ అభిప్రాయం ఏమిటి ఆ కథ వ్రాయడంలో?"

బుచ్చి చిరునవ్వు నవ్వి "నువ్వెలా అర్థం చేసుకొన్నావ్?" ఎదురు ప్రశ్న వేశాడు

"నిన్నొక 'పెసిమిస్ట్'గా వూహించాను అసలు, కరెన్సీమీద నీ కెందు కా కోపం?"

ఈ ప్రశ్నకి బుచ్చి మందహాసం చేస్తూ అన్నాడు!

"నువ్విప్పుడు ప్రపంచంలో ఏ దేశాన్ని తీసుకొని చూసినా నీకు ప్రత్యక్షంగా కనిపించేవి రెండు తరగతులు: పేపర్లలో 'స్వర్గాల' ఎడ్వర్టైజ్‌మెంట్స్ చూస్తూ వాటిని అనుభవించే తరగతి, అసలా పేపర్లనే కొనుక్కునే తాహతులేని తరగతి వాళ్లూ మనుష్యులే, వీళ్ళూ మనుష్యులే కాని మానవత్వం ఆ కరెన్సీతో కృత్రిమంగా కొలవబడి—సెంటువాసనలు, కుళ్లు కంపులు అనే రెండు చిన్న తరగతులుగా విభజించబడి పోతున్నాయి తన చుట్టూరా వున్న వస్తువులని పరీక్షించలేక పేద కుంగి కూలిపోతూంటె, కార్లమీద కాలొనుక్కొని ర్లు కాలాన్ని విలాసాలకి వృథా చేసేస్తున్నారు శ్రీమంతులు వీళ్ళకి డబ్బుంది గాబట్టి ఎలాంటి పనీ చేయనక్కరలేదు కాని కడుపుకోసం బీద ప్రతిక్షణం చమటోడ్చి పని చేయవలసిందే అయితే ఈ కష్టజీవి మరీ అజ్ఞాని అయిపోతున్నాడు తరతరానికి తనకీ ప్రభుత్వానికి గాఢమైన అంతరం వుందనిగాని, కనీసం ప్రభుత్వం 'వాడి' అనే ధ్యాసగాని తెలుసుకోవడం లేదు అందుకు ముఖ్య కారకులు ఈ 'సోకాల్డ్' ప్రజామంత్రులు" అని క్షణం ఆగి—

"ఈ శాసనాలతో, అధికారాలతో, స్వార్థాలతో కరెన్సీ కొందరి దగ్గర మూలుగుతుంటె, పస్తులతో పడి చస్తున్న పేదల దృష్టి 'నా క్షేమం' 'నా పిల్లలసుఖం' 'నా యింటిక్షేమం' అని పరిమిత పరిధిలో తిరుగుతూ అజ్ఞానం, అవివేకం, ఈర్ష్య, మూఢ్య రకరకాల మాఢ్యాలన్నీ ఈ కొంపల్లో వేళ్లు పాతుక పోతున్నాయి

"ఈ దారిద్ర్యమనేది మగాడిని అలా చేస్తుంది యిటు ఆడవాళ్లని—నూతిలో కప్పలా ప్రపంచమంటె ఏవిటో తెలీక, ఆ 'పాడు ముదళ్లు' చొంగమాటలతో మూతులుమీద మూతులు పెట్టుకొని, ఎవరన్నా కొత్త రిఫారమ్ తీసుకరావాలని ప్రయత్నిస్తే—నిలువునా చంపేస్తారు ఇలాగ్గా మన సమాజం ఏళ్ళేళ్ళపైనించి పతనమై పతనమై, చివరికి స్వరాజ్యమొచ్చి నాలుగేళ్లు గడచినా యింకా పతనమై పోతోంది

"ఇవన్నీ దారిద్ర్యం తెచ్చే ఫలితాలేనా?" అని చిరునవ్వు నవ్వి—

"ఈ మాటలు ఒకటీ ఈకథలో వుపయోగించలేదు ఎందుకు? కథ ఉపన్యాసధోరణిలో పోతుందని కథ అనేది నీ, నా జీవితాలని చిత్రించాలేగాని ఉద్రేకాలతో వుపన్యాసాలిస్తే పాఠకుడు కథని చదివి, చదివినట్టే మరచిపోతాడు" అన్నాడు

బుచ్చిబాబు వుపన్యాసం కోలపాట కాబోలు లాగుంది, జగన్నాథం సావకాశంగా కుర్చీకి చేరబడి వింటున్నాడు ఇంతలో బుచ్చి ఆగడం, స్టేషన్‌లో గంటలు వాగడం రెండూ ఒకేసారి జరిగాయి జగన్నాథం తుళుక్కుపడి 'బాప్' అని కాఫీ నోట్లో పోసుకొన్నాడు

స్టేషనులోకి వచ్చేసరికి, మెయిలుగూడ వచ్చి ప్లాట్‌ఫారంమీద ఆగింది ముందు సీట్లు సంపాయించుకోవాలని యిరువురూ, యింటరు క్లాసు వెతుక్కుంటూ వచ్చారు చివర కంపార్ట్‌మెంట్‌లో ఖాళీ దొరికింది పోర్టరుచేత రెండు సూట్‌కేస్‌లూ లోపల పెట్టించి జగన్నాథం బయటికి వచ్చాడు ఇద్దరూ అటు బుక్‌స్టాల్‌కి వెళ్లి కావలసిన పత్రికలు కొనుక్కొన్నారు పత్రిక తిరగేస్తూనే జగన్నాథ్ అడిగాడు:

"నీకు విడోమారేజ్ మీద ఎలాంటి అభిప్రాయం వుంది?"

కాసేపటివరకు బుచ్చి సమాధానమివ్వలేదు ఏదో ఆలోచిస్తున్నట్టున్నాడు చివరికి చిరునవ్వు నవ్వి:

"స్వాతంత్ర్యం వచ్చిందగ్గర్నుంచి మనదేశంలో స్త్రీ సాంద్రత మరీ హెచ్చిపోతోందిరా అలాంటప్పుడు నిముషానికో విలాసిని రూపొందుతూంటె యింకా ఈ విధవా వివాహాలేమిట్రా?"

జగన్నాథంగూడ నవ్వేశాడు "పాపం. మరి వాళ్ళగతో?"

"అప్పుడు మగాళ్లకోసం యుద్ధం జరుగుతుందిలే"

ఈహాస్య సంభాషణ కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చింతర్వాత సీరియస్ మూడ్‌లోకి జంప్ చేసింది సమాజంలో స్త్రీని సంస్కరించాలంటే బాల్య వివాహాల బహిష్కరణ, వితంతు వివాహాల ప్రోత్సాహం అవసరమే కాని అంతకంటె మొట్టమొదట దేశం మొత్తంమీద రావలసిన సంస్కరణ ఆర్థిక అసమానత్వం సమసిపోవడం ఆర్థికంగా బీదవాడు కావడంవల్లే మన సమాజంలో నానాటికీ చూస్తుండగానే మాఢ్యం వేళ్లు పాతుకుపోతోంది వాళ్ళ లైఫ్‌ని డివైడ్ చేస్తే మనకి కనిపించేది అజ్ఞానం, అమాయకత్వం—అంతేగాని కొద్దిగానైనా రాజకీయ చైతన్యం లేదంటాడు బుచ్చి

(21-వ పేజీ చూడండి)



# అపశ్రుతులు

(15-వ పేజీ తరువాయి)

"సరె, అవి అసలు కిటుకులే అనుకో, మనం భారీ ఎత్తున పీటిని సమర్థిస్తేనేగాని సమాజంలో స్త్రీకి గౌరవం దక్కదు" అన్నాడు జగన్నాథం

"ఒక మాట చెబుతాను విను జగన్నాథ్ మనం అంతఃకలహాలతో కొట్టుకచచ్చేప్పుడు మహమ్మదీయులు దండెత్తి మన్ని పూర్తిగా నాశనం చేసేశారు తర్వాత మొగలాయిలని అంతంచేసి ఆంగ్లేయులు మన సైతికశక్తినే అణచేశారు వేదకాలం నించి మనదేశంలో ఆచరణలో వున్న సమాజజీవితం, నీతి నియమాలు మెల్ల మెల్లగా సడలిపోయాయి పూర్తిగా మతం మారిపోయాం ఆర్థికంగా బీదలమై, సైతికంగా మూర్ఖులమై, సమదృష్టి లేక సమాజం యొక్క అస లర్థాన్ని మరచిపోయాం అలాంటి సమాజాన్ని ఉద్ధరించడానికి మొదట మనం వేరుపురుగుల్ని అంతమొందిస్తేగాని, మన సమాజవృత్తం వర్ధిల్లదు"

జగన్నాథం మాటాడలేదు కంపార్ట్‌మెంట్‌లో పెద్దమనుషులు పత్రికలు చదువుకొంటున్నారు చిన్నపిల్లలు కిటికీల్లోంచి తిరుగుతున్న భూమిని చూసి చప్పట్లు కొట్టుకొంటున్నారు ఆ చివర కూచున్న యిద్దరమ్మాయిలు వీళ్ళ దేశోద్ధారక వుపన్యాసాలు వింటూ, వీళ్ళకి వినిపించకండా వెటకారిస్తున్నారు

రైలు పొగలు కక్కుకొంటూ పోతోంది తుని వచ్చింది స్నేహితులిద్దరూ దిగి 'టీ' తీసుకొన్నారు రైలు కదలింది సామర్లకోటగూడ దాటింది రాజమండ్రి వస్తోంది బుచ్చిమనస్సు మళ్ళా కలతచెందింది ఇల్లు చేరుకొనేసరికి ఎదురుగా జానకి వస్తుంది ఆ అమాయకదృష్టి, జాలిగొలిపే పెదవులు, రాళ్ళని సయితం కరిగించే మాటలు—తలపుకు వచ్చేసరికల్లా కళ్ళనీళ్లు తిరుగుతున్నాయి

హోల్డాల్ కట్టుతున్నాడు జగన్నాథం గమ్యస్థానం సమీపించేకొద్దీ జగన్నాథం మనస్సులో ఆనందాలు రేకెత్తుతున్నాయి తిరిగిపోయిన స్మృతిపుటలో గోదావరి షికార్లు, బొమ్మూరు ట్రిప్పులు, కాలేజీ స్పోర్ట్స్—అన్నీ జ్ఞాపకం వస్తున్నాయి

సగర్వంగా బండి రాజమండ్రి ప్లాటుఫారంమీద ఆగింది స్నేహితులిద్దరూ బండి దిగారు ఒకరు కొద్దిసేపట్లో రాగలిగే కల్లోలాన్ని తలచుకొని తల్లడిల్లిపోతూంటే, మరొకారు జరిగిన సంగతులని జ్ఞప్తికి తెచ్చుకొని పొంగిపోతున్నారు

స్టేషను అవతలికి వచ్చిం తర్వాత 'రేపు కలుసుకొంటా' నని స్నేహితుణ్ణి అటు పంపించి తన యింటికి బయలుదేరాడు బుచ్చి ఇంతవరకూ ఎవరి దృష్టిలో పడగూడదనుకొంటూ వచ్చాడో ఆ మనిషి కంట్లోనే ముందుగా పడ్డాడు

అరుగుమీద చిరునవ్వు నవ్వుతూ నిలబడ్డ జానకిని చూసి తనూ చిరునవ్వు నవ్వకండా వుండలేకపోయాడు నవ్విన తర్వాత బాగుండదనో ఏమో నోరు విప్పి ఏదో అనబోయాడు—కాని జానకి ప్రశ్న వేయడంతో ఆగిపోయాడు

"పర్యవసానం చెప్పవేబ్బాయేనా ?"

ఫటోన వచ్చి ఆమాటలు బుచ్చిగుండెల్లో గుచ్చుకొన్నాయి ఊపిరి అందక తికమక పడ్డాడు మరి మాటాడలేదు, లోపలికి చరచర వెళ్లిపోయాడు కాని జానకి వదలేదు వెనకపడింది

"బుచ్చీ! ఈ విషయాల్లో నీ కవిత్వపు మాటలు చెల్లవు' అని నేను ముందే చెప్పలేదూ? నామాట పెడచెవిని పెట్టి వెళ్లావ్! పర్యవసానం అదే—" అని నవ్వాపుకొంటూ "పేడనీళ్లు ఎవరు చల్లారు?" అంది.


బుచ్చి నోట మాట లేదు చివరికి ప్రయత్నంమీద అన్నాడు

"జానకీ, మనిషిమీద పరిసరాలకి ఎంతో అధికారం వుంది ఆ సమయాల్లో వాడు తాత్కాలికంగా గుడ్డివాడై పోతాడు కాని చివరికి ఎప్పుడో ఒకనాడు వాడికి కనువిప్పు కలుగుతుంది అంతవరకు మనం కాచుకో వలసిందే! ఓర్పు, ధైర్యం"

[ఇంకావుంది]

★

రాజా బ్రాండ్ బంగారు కవరింగ్
ఆభరణములు
10 సం॥ గ్యారంటీ




రౌండు వాడం కాపి చంద్రహారములు 42 యించి, పేట 1-కి రు 11/ సాదా న్లపూసల చైను 18 యించి 1-కి రు 5/- ఫ్లవర్ నల్లపూసల చైను 18" యించి 1-కి రు 7/8/- ఆర్డరుకో 800 డిజైనులుగల క్యాటలాగు పంపబడును ప్యాకింగు పోస్టేజి రు 1 0-0 అదనము

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ,(రిజిష్టర్డు)
రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం

విన్నకోట సీతారామయ్య అండ్ కో.,
పార్కు రోడ్డు :: విజయవాడ
గుంటూరు బ్రాంచి : రైలుపేట, గుంటూరు.
ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల పొన్నూరు - తెనాలి - నర్సారావుపేట - మార్కాపురం - ఏలూరు - రాజమండ్రి.
"పెటర్", "పెటర్-ఫీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కర్" పంపులు,
చెఱకుగానుగలు, "కిర్లోస్కర్-బ్రూక్" మోటారు పంపుసెట్లు.
సెల్సు - సర్వీసు గ్యారంటీ,
— డిష్ట్రిబ్యూటర్లు —
కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

పెద్దకథ

# అహోరాత్రులు

శ్రీ యన్. ఆర్ నంది

[గత సంచిక తరువాయి]

## 3

నకి వచ్చిందని తెలీగానే, స్నేహితు రాండ్రు, సహపాఠినులు చూడ్డానికి వచ్చారు తీసిపోయిన ముఖాన్ని చూసి ఆశ్చర్యంగా 'ఇదేవిఁటే నాలుగేళ్ల కాపురానికే నాయనమ్మవై పోయావ్!' అని ఎగాదిగా పరీక్షించ మొదలుపెట్టారు జానకి చిరునవ్వు నవ్వి వూరుకొంది

వీళ్ళతోబాటు ముత్తైదువలు, యిల్లాళ్ళు గూడ వచ్చారు వాళ్లూ ఇదే ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు అసలు జానకి ఏ పండగా పబ్బమూ లేంది ఎందుకు అగస్మాత్తుగా వచ్చిందో వాళ్లంతగా పట్టించుకోలేదు ఏవేవో తనకి, తన కాపురానికి సంబంధించిన ప్రశ్నలు యధాలాపంగా వేశారు ఏదో సమాధానాలు జానకి ముక్తసరిగా చెప్పింది ఆడవాళ్లు యింకా ఏవేవో అడిగారు అసలు విషయం వీళ్ళకేం తెలుసు అనుకొంది జానకి

ఈ కుటుంబంలోగూడ కొన్ని మార్పులొచ్చాయి మధ్యాహ్నం సుందరమ్మ అరుగుమీద వేసుకొనే బాతాఖానీకి తులసమ్మ హాజరు కావటంలేదు మొదటిరోజు ఏదో అనుకొన్నారుగాని, వరసగా మూడు రోజులు రాకపోయేసరికి నిజంగా వాళ్లకి సంగతి వింతగానే తోచింది స్వయంగా తులసమ్మని చూసిన ఒక యిల్లాలు అంది

"ఏవిఁటోనమ్మ!. మాటలేదు, మంతిలేదు ఒంటరిగా కూచొని ఏదో ఆలోచిస్తుంటుంది పలకరించినా పరధ్యానంగా ఊఁ-అంటుంది, లేకపోతే అదీలేదు"

నిజమే తులసమ్మలో పెద్ద మార్పు వచ్చింది నిలబడ్డా, కూచొన్నా, ఏ పని చేసినా కూకురుతలంపే ఆమె జీవితం ఏవిఁటి అనే ఆవేదనే! కాని జానకలో యిలాంటి మార్పులేమీ కనిపించలేదు అయితే జానకి రాకకి, తులసమ్మ మూగనోముకి ఏదో సంబంధం వుండకపోదని ఒక యిల్లాలు ఈ విషయాన్ని కదిపింది

తల్లి ఏదో మళ్లా బుచ్చిమీదికి సూటీలు విసురుతుందని జానకి భయపడింది కాని తులసమ్మ చాలసేపటివరకూ ఏం మాటాడకండా, చివరికి ఒక దీర్ఘనిట్టూర్పు విడుస్తూ "ఏం చెప్పమంటావమ్మ యిదంతా ఖర్మ" అంది బాధగా

ఆమె అంతటితో ఆగలేదు తటపటాయించి, తులసమ్మని లేపి అసలు రహస్యాన్ని తెలుసుకోవాలనే దుగ్ధతో, యింకా ఏదో అడిగింది కాని ఛప్పున జానకి లోపలనించివచ్చి ఊర్ధ్వస్వరంతో–

"అవన్నీ ఎందుకు సుందరమ్మత్తా, పోనిస్తూ" అంది

సుందరమ్మ నోరు నొక్కుకొని జానకికేసి చూసింది

"అదేవిఁటమ్మ అలా అంటావ్! నీ కష్టసుఖాలు మాకుకాక మరెవ్వరికి? ఈవాళ నువ్వు ఇంద్రభోగాల ననుభవిస్తుంటే మేం చూసి మురిసిపోతాం నువ్వు సుఖంగా వుంటే, మేం కొండెక్కినంత ఆనందపడతాం అలాంటిది నీకిలాంటి కష్టంవస్తే నోరు నొక్కుకొని ఎలా కూచొంటామమ్మ?"

పోనీ అవన్నీ మీకెందుకు మీ గొడవ మీరు చూసుకోండురూ–అని నోటి చివరవరకు వచ్చినమాటల్ని ఆపుకొంది జానకి అలా కట్టె విరచినట్టు మాటాడితే, సానుభూతి చూపవచ్చిన సుందరమ్మే, తనమీద చాటుప్రచారం సాగిస్తుంది

మళ్లా సుందరమ్మే అంది "అంతా చాలవరకు తెలిసింది, తల్లీ ఒకళ్ళ కర్మానికి మరొహరు కర్తలు కారు చూడు, ఎంతైనా మనస్సుకదా? ఇంతవరకు పువ్వుల్లో పూజించి, చివరికి ముళ్ళల్లో చేజేతులా తోసేసుకొన్నామే అని బాధపడుతుంటుంది"

ఈ మాటలు బలంగా ఒక వ్యక్తిని బాధపరుస్తవని జానకి భయపడింది

"పోనీ అత్తా, యిహ వూరుకోండురూ"

సుందరమ్మ ఈ మాటలు 'పాపం, జానకి నిజంగా అభాగిని' అనే అభిప్రాయానికి తోసేశాయి "ఇంత అమాయక జీవానికి అలాంటి రాక్షసుడు దొరికాడు" అంది

జానకికి మహా చిరాకు వేసింది లేచి లోపలికి వెళ్లిపోయింది అయినా సుందరమ్మ వూరుకోలేదు ఇంకా ఏవిఁటేవిఁటో ప్రశ్నిస్తూనేవుంది కాని తులసమ్మమాత్రం మూగప్రతిమలా కూచొనివుంది

ఇంతవరకూ లోపల ఏదో రాసుకొంటున్న బుచ్చిబాబు ఈ మాటలు కలిగించిన చిరాకువల్లో, లేక నిజంగా ఏదైనా పనుండో —లేచి చరచర బయటకి వెళ్లిపోయాడు అతని వెనకనే ఆతృతగావచ్చిన జానకి— బుచ్చి దాటిపోగానే, అటు సుందరమ్మకేసి ఉక్రోషంతో ఒక చూపువిసిరి విసురుగా తలతిప్పుకొని లోపలికి వెళ్లిపోయింది

వచ్చి నాలుగుదినాలన్నా కాలేదు! వీధి వాళ్ళందరికీ తన విషయమే కావలసివస్తోంది ఎంతో తమకీ, తన సుఖదుఃఖాల్లో పాలువున్నట్టు మాటాడుతున్నారు తను అసహ్యించుకొన్నా వాళ్లు వూరుకోరు! ఇంకా, యింకా మాటాడతారు దీనివల్ల యింట్లో వాతావరణం మారుతుంది పార్టీలుగా విడిపోతారు సూటీలు, పోటీలు,


పండిత డి గోపాలాచార్యులవారి

అరుణ


సుప్రసిద్ధ

గర్భాశయరోగనివారిణి

★

స్త్రీలకు తరుచు కలుగు ఋతు సంబంధమైన వ్యాధులను నిర్మూలించి సత్సంతానము కలిగించును

★



ప్రతి చోట దొరకును

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్

మద్రాసు-17.

మూతి విరుపులు—చివరికి ఏదో పెద్ద అఘాతం తగిల్తేగాని శాంతించరు అన్నిటికీ తనే మూలమని, తనమీద తనకే విరక్తి పుట్టే విషవాతావరణాన్ని సృష్టిస్తున్నారు

తను ఎక్కువగా జాలిపడేది బుచ్చి గురించి బుచ్చిలో ఎలాంటి తప్పూలేదు అతన్ని అనవలసిందికాదు తల్లి గూడ కొద్దిగా శాంతపడింది—తన బోధవల్ల కాని ఈ ఆడవాళ్లుమాత్రం సానుభూతిగా మాటాడుతూనే, ఆమె గాయాన్ని లేపి కారం చల్లుతున్నారు ఫలితాలు కుటుంబ కలహాలు బుచ్చి యిప్పుడు రాసుకొంటున్నవాడల్లా దిగ్గనలేచి వెళ్ళిపోవడం అందుకే

బుచ్చి తిరిగివచ్చేసరికి సాయంకాలమైంది వెంట జగన్నాథాన్నిగూడ తీసుకొచ్చాడు బుచ్చిని పలకరించాలని వచ్చిన జానకి, ఈ అపరిచితుణ్ణిచూసి వచ్చినట్టే లోపలికి వెళ్ళిపోయింది

స్నేహితులిద్దరూ చాలసేపు ఏవేవో మాటాడుకొన్నారు ఏ విషయంగురించో కీచులాడుకొన్నారు వాదించుకొన్నారు చివరికి జగన్నాథం తల వంచేసరికి బుచ్చి విజయహాసం చేశాడు ఇంతలో లోపలనించి 'టీ' తీసుకోమన్న పిలుపు వినిపించి బుచ్చి లోపలికివెళ్లాడు తిరిగి రెండు కప్పులతో ప్రత్యక్షమయ్యాడు కాళీచేసి యిరువురూ బయటికి వెళ్లిపోయారు

చీకటి బాగాపడిన తర్వాత బుచ్చి ఒక్కడు తిరిగివచ్చాడు భోజనం అయిన వెంటనే ఆ రాతలో నిమగ్నుడయ్యాడు

గంటలు గడచిపోతున్నాయి మెల్లగా జానకి బయట పక్క వేసుకొంది కాని నిద్రపట్టలేదు పోనీ బుచ్చితో ఏదన్నా బాతాఖానీ వేసుకొందామంటే, ఆయనేదో మహాపర్వాలు లిఖిస్తూ కూచొన్నాడు ఏం పాలుపోలేదు ఏదన్నా పుస్తకంవిప్పితే చదివింది తలకెక్కదు! ఏవో కలతలు—దృష్టిని బుద్ధిని చెదరగొట్టేవి ఇక ఈ వేళ లాభంలేదు నిద్రరాదు లేచింది లేఖిని చప్పుడు మరీ ఎక్కువగావుంది మెల్లగా లోపలికివచ్చింది బుచ్చి ఆమెని గుర్తించలేదు చాలసేపు కుర్చీ నానుకొని నిలబడింది ఇక లాభంలేక మెల్లగాపిలచి అడిగింది

"ఏమిటో బ్రహ్మరాత?"

బుచ్చి తలతిప్పి స్వరం వినిపించినవేపుకి చూశాడు జానకి ఎదురుగా వచ్చింది కలాన్ని డ్రాయరుమీద వుంచి విశ్రాంతిగా కుర్చీకి చారబడ్డాడు ఆవలిస్తూనే అన్నాడు, రాసేది కథ అని

"కథావస్తువు?"

"సమాజం, సమాజంలో వ్యక్తులు, వ్యక్తుల్లో 'దౌర్బల్యం"

"ఇంకేం? రాజుగారి ఏడుచేపల కథలా వుంది అయితే విమర్శా?"

"విమర్శన, సమర్థన—రెండూను"

"ఆధారం?"

"నా అనుభవం"

"గురి?"

"నువ్వు—ఐ మీన్—ఒక అభాగ్యరాలు"

"క్లైమాక్స్?"

"సమాజంలో వచ్చే కలతలు, సంస్కరణ"

"ముగింపు?"

"ఆ అభాగ్యురాలి బలి"

"హాఁ!" అంది ఒక్కసారే జానకి ఎందుకో గుండె దడదడమంది ఇది గ్రహించే బుచ్చి మెల్లగా కుర్చీలోంచి లేచి ఇటూ అటూ పచార్లుచేశాడు జానకినైతే పరీక్షగా చూడలేదుగాని, ఈ మాటలకి ఆమెలో ఎలాంటి సంచలనం కలుగుతుందో తెలుసు మెల్లగా ఈ విషయాన్ని విశదీకరిస్తున్నట్టు అన్నాడు

"ఇద్దరు స్త్రీలని తీసుకొని రాస్తున్నాను జానకీ ఒకతె పరదాలవెనక పెరిగి ప్రపంచమంటే ఏమిటో తెలీని మూర్ఖురాలు, రెండవది కొంతవరకు చదువుకొని, కాస్తోకూస్తో ప్రజల్ని అర్థంచేసుకొని చివరికి మూర్ఖుల మధ్య గొంతెత్తి అరవలేక గింజుకు చచ్చిపోయిన అభాగిని పిల్లిదరిచావు సమాజాన్ని కదపలేదు కాని కదిపినట్టు మరోవిధాన రాస్తున్నాను. అదే సమాజాన్ని ఉద్ధరించే మార్గం"

ఈ మాటలు అంటున్నపుడు బుచ్చి ముఖంలోకూడిన రక్తం, వణికిన పెదవులు జానకిని చాల భయపెట్టాయి కాని చివర ధ్వనించిన ఆశావాక్యాలతో కాస్త స్థిమితపడి మెల్లగా అంది "మనలో లోపం వుంచుకొని సమాజమేదో సజీవప్రాణి అన్నట్టు విమర్శిస్తే లాభమేమిటి బుచ్చి?"

"నా మాటలు నీకు అర్థంకాలేదు మనమందరం కలిస్తేనే సమాజం కాని దురదృష్టవశాత్తు మనం సమాజంలో అనామకులం అజ్ఞానప్రజ నోరే సమాజంలో ఎక్కువగా వినబడుతోంది వాళ్ళ మతి ఎంతో, గతీ అంతే అన్నట్టు ఆ చిన్నపిల్లలనిగూడ అసూయాపరులుగా తయారుచేస్తున్నారు దాంతో స్వార్థం, ఈ స్వార్థం నించి 'నా' అనే పరిమితత్వం, అందునించి చూస్తూ, కాస్త ఆధునికభావాలు కలవాళ్లని కుర్రకుంకలని తిట్టి శపించడం, అవే వాళ్లకో 'హాబీ' అయిపోయింది వాటికి ఎంతో మంది గురి అవుతున్నా, వాళ్లు గుణపాఠాలు నేర్చుకోలేకపోతున్నారు మనం వీళ్ళని బోధిస్తూ ఒకదారికి తీసుకరాలేంగాని, సాహిత్యంతో కొంతవరకూ వీళ్ళని బాగు చెయ్యగలం అందుచేత ఆ అభాగినులని బలిచేసి—మరో స్త్రీలో జ్ఞానబోధ కలిగిస్తాను"

జానకి కాసేపటివరకు ఏం మాటాడలేదు బుచ్చిమాటల్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నిస్తోంది ఒకసారి ఆ కాగితాలకేసి చూసి, మళ్లా బుచ్చికేసి దృష్టిని తిప్పుకొని అంది.

"కథని ఏ ఏంగిల్‌నించి ప్రొసీడ్ చేస్తావ్?"

"మగవాడికి స్త్రీమీదవున్న చిన్నచూపు నించి"

"మరి యిందులో సమాజానికి సంబంధం?"

"మాధవమ్మగారిని పట్టుకొని వేళ్ళాడే ముసలివాళ్ళ మూలుగులు చదువుకొన్న

(34-వ పేజీ చూడండి)

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ నాణ్యతయే దాని ఘనత ★



★ ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది అప్పాదురై నశ్యమే

ఆ. అప్పాదురై ముదలియార్ & సన్స్

౭౯, ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం 189, మద్రాసు-1

# అపశ్రుతులు

## (౮-వ పేజీ తరువాయి)

వాళ్ళని ఎలా బాధిస్తవో రాస్తే—యిలాంటి ప్రజలతో కూడిన సమాజంమీద విమర్శ వస్తుంది"

"అయితే శేఖరం యిలా మారినవాడే అంటావా?"

"కాఁ" అన్నాడు బుచ్చి తడుముకోకుండా

"అతనిలో మార్పు వస్తుందని నీకు నమ్మకం వుందా?"

"తప్పకుండా వస్తుంది వాడు మొదట్లో నిజంగా ఎన్నో ఉన్నతభావాలు కలవాడే కాని, వెనకతగిలే పోటీలు వాడి మతిని చెడగొట్టాయి"

"దానికి లొంగిపోవడం దుర్బలత్వం కాదంటావా?"

"అహాఁ, నిజంగా దుర్బలత్వమే అంటాను కాని జానకీ, నీ చుట్టూ పెద్దపెట్టున నిప్పు అంటుకొంటె ఏంచేస్తావ్? నువ్వు మనిషివనే మరచి, అందునించి తప్పించుకోడానికి, సిగ్గుగూడ విడచి గొంతుక పోయేట్టు అరుస్తావు అప్పుడు నువ్వనే సాహసాలు, ధైర్యాలు ఎక్కడుంటై? ఆ 'స్థితి' అలాంటిది అవునా?"

జానకి సమాధానం చెప్పలేదు శేఖరాన్ని అంతగా మార్చేది ఆ వెనకనున్న 'రోదా'? అప్పుడే జ్ఞాపకంవచ్చింది శేఖరంగూడ కథలు రాస్తాడని ఈ టాపిక్‌ని మారుస్తూ తమాషాగా అడిగింది

"నువ్వు రాసే కథని చదివి, దానికి వ్యతిరేకంగా శేఖరం మరోకథ రాస్తే?"

బుచ్చి చిన్నగా నవ్వాడు

"కౌలుష్యాన్ని రాయడానికి కలం ఒప్పుకోదు జానకీ నగ్నసత్యం మెదడుని ప్రేరేపిస్తేగాని ఏ అవయవం రచనకి సాయపడవు"

"ఒకవేళ రాస్తే?"

"అసలు వ్రాయడు వాడికింకా ఆత్మవిమర్శనాజ్ఞానం కలగలేదు"

బుచ్చిబాబు గాఢమైన ఈ నమ్మకం ఏవిటో జానకికి అర్థంకాలేదు ఇప్పటికీ శేఖరంమీద బుచ్చికి యింత దృఢమైన నమ్మకం ఎందుకుందో—మరి తనెందుకాయన్ని అసహ్యించుకొంటుందో, తనకే అర్థంకాలేదు ఆ సమయంలో తను శేఖరం గురించి బుచ్చితో అన్న పరుషవాక్యాలు జ్ఞాపకానికొచ్చాయి

శేఖరం వ్యక్తిగతంగా మంచివాడే కాని ఆయనలో సాహసంలేదు ప్రతీ చిన్నవిషయానికి కోపిష్ఠి అయిపోతాడు దాంతో ఎక్కడ 'వీక్ పాయింట్' వుంటుందో అక్కడ తన అక్కసుని తీర్చుకొంటాడు పశువులా తను మనిషినని మరచి ప్రవర్తిస్తాడు

ఈ మాటలు ఆమెని భయపెటాయి అప్పుడేమనస్సు పిరికిమంత్రం వేసి, వాక్శక్తి ఉడిగిపోయింది బుచ్చికి ముఖం చూపించలేక బయటకు వెళ్ళిపోయింది

మెల్లమెల్లగా రోజులు గడచిపోతున్నాయి వారంరోజులు తిరిగేసరికి బుచ్చి వ్రాసిన కథ పూర్తయిపోయింది తిరిగి చదువుకొన్నాడు తను రాసిందేగాని, ఆ భాష, ఆ శైలి, ఆ వాక్యాలు, పాత్రల సహజత్వం ఆశ్చర్యపరచేవి మరోదగ్గర ఏదో పెద్దగా లోపించి, రచన చప్పబడిపోయినట్టనిపించేది సమాజాన్ని ఎలా సంస్కరించాలో చివర ఒక స్త్రీ చేత ప్రయోగపూర్వకంగా కథని నడిపించాడు కాని తిరిగి చదివేసరికి అది చాలదేమో, ప్రజ, పాఠకులు దాన్ని అంతగా ఖాతర్ చెయ్యరేమో అని సంశయించాడు అయినా తన ఆత్మశక్తి గొప్పదనే తృప్తితోనే కాగితాలని జతజేసి జానకిని పిలిచాడు జానకి వచ్చింది

"కథ పూర్తయింది చదివి వినిపిస్తాను నీకు తోచినట్టు కథమీద అభిప్రాయాలని చెప్పు"

జానకి కుర్చీలో కూచొంది బుచ్చి చదవడం మొదలుపెట్టాడు మొదట మెల్లగా, రానురానూ కంఠస్వరం హెచ్చింది అందులో అమాయకురాలు, అజ్ఞాని అయిన గృహిణి, లక్ష్మిమాటలు చదువుతుంటె, సన్నగా జాలిగా బుచ్చికళ్ళనించి నీళ్లు తిరుగుతున్నాయి అదే గొంతుకతో చదువుకొన్న సావిత్రిమాటలు చదువుతూ ఆవేశంతో కంపించిపోతున్నాడు

మాటల్లోవున్న తైక్ష్ణ్యమో, శైలిలో పాత్రల్లోవుండే సహజత్వమో—జానకికూడ కంపించిపోతోంది మొదటి ప్రకరణం పఠంకాలేదు, బయటనించి బుచ్చినెవరో పిలిచారు బుచ్చికి లేవడానికి బుద్ధిపుట్టలేదు, జానకిని వెళ్లి చూడమన్నాడు జానకి వెళ్లి, తిరిగొచ్చి 'మొన్ననోకసారి వచ్చినతనే' అంది

బుచ్చి ఛప్పున లేచి బయటకు వెళ్లాడు తిరిగి జగన్నాధరావుతో లోపలికివచ్చాడు కాని జానకి లేదు లోపలికి వెళ్లిపోయి వుంటుందని, తనూ లోపలికివెళ్లి జానకిని తీసుకొచ్చాడు జగన్నాధాన్ని పరిచయం చేశాడు ప్రతి నమస్కారాలయాయి

"ఇంతవరకూ ఈ కథగురించే మా యిద్దరం మాటాడుకొంటున్నాం సరే, నువ్వు కూడ వచ్చావ్ పూర్తిగా అయినతర్వాత మీ అభిప్రాయాలు చెప్పండి" అన్నాడు బుచ్చి

జానకి కుర్చీ కొంచెందూరంగా లాక్కొని కూచొంది బుచ్చి, జగన్నాధం దగ్గరగా కూచొన్నారు బుచ్చి మళ్ళా చదవ మొదలుపెట్టాడు జగన్నాథ్ కుర్చీలో సావకాశంగా కూచొన్నాడుగాని, ఆ కథని విన్నేస్థితిలోకి చాలసేపటికిగాని రాలేకపోయాడు జానకి భూమినిచూస్తూ వుండిపోయింది

కథ పూర్తయింది—గంటన్నరకి చివరి వాక్యాన్ని చదివి బుచ్చి తృప్తితో, సంతోషంతో, ఆనందంతో తేలికైపోయాడు. జగన్నాథ్ గూడ నిట్టూర్పువిడుస్తూ చిరునవ్వు నవ్వాడు


## గానకళాబోధిని

వెలువడినది. అపూర్వ సంగీతగ్రంథము వెలువడినది.

By Mr & Mrs N C Parthasarathy

సంగీతమును ప్రారంభమునుండి రాగాలాపనలు కల్పనస్వరముల వరకు నేర్చుకొనవారికిని, లోయర్ హైయ్యర్ గ్రేడ్ పరీక్షలకు పోవు విద్యార్థులకు శాస్త్రము, ప్రాక్టికల్ గ్రావులతోను వరకములతోను విపులముగా వ్రాయబడినది $8\frac{1}{2} \times 5\frac{1}{2}$ (డెమ్మీ 1/8) సైజులో 750 పేజీలు గల పుస్తకము గ్లేజు కాగితముపై ముద్రింపబడిన పూర్తి క్యాలికో బైండు పుస్తకము వెల రు 10/-లు పోస్టేజి ప్రత్యేకము అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపేది

బాలసరస్వతీ బుక్ డిపో, పి బి నెం 3, కర్నూలు.

మరియు

వెంకటురాం అండ్ కో, వల్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు,

అన్ని బ్రాంచీలలోను హిగిన్‌బాదమ్సు. అన్నిస్టాల్సులోను దొరకును

బుచ్చి కాయితాలని టేబిల్ మీద వుంచుతూ అన్నాడు "వెల్, ఇప్పుడు ముందుగా మనకి కావలసింది కథాగమనం, కథావిధానం, శైలి, భాష, సంభాషణ, పాత్రల మనస్తత్వాలు—అవికావు కథ ఏ దృష్టితో రాయబడిందో, దాన్ని కథ అందుకోగలిగిందా లేదా అని ?"

జగన్నాథ్ జానకికేసి చూశాడు జానకి ఒకసారి రెప్పలుఆడించి బుచ్చికేసి దృష్టి తిప్పుకొంది

"మొదట మీరు చెప్పండి" అన్నాడు జగన్నాథం జానకి నుద్దేశించి

జానకి ఛప్పున తలతిప్పి "నాకంత శక్తి లేదండి" అంది

"ఇందులో శక్తి, అశక్తుల ప్రసక్తిలేదు కథ 'క్లైమాక్స్' ని అందుకోగలిగిందా లేదా ?" అన్నాడు బుచ్చి

"ఇటు జగన్నాథ్ గాని, అటు జానకి గాని ఏం మాటాడలేదు మళ్ళా బుచ్చి ఏదో అనాలని నోరు తెరచేసరికి జగన్నాథ్ అడిగాడు "అసలు కథకుడు దేన్ని గురి చూశాడు ?"

"దాన్ని పాఠకుడు నిర్ణయించుకోవాలి, కథకుడి పనికాదు "

బుచ్చిమాటకి జానకి అడ్డుపడింది "కథకుడు కథరాసేది ప్రజకోసం ప్రజలు అజ్ఞానులని నీకు తెలుసు అలాంటప్పుడు కథలోని అంతరార్థాన్ని వాళ్ళకేవదిలేస్తే, వాళ్ళెలా గ్రహించగలరు ?"

"గ్రహించుకోవలసింది—అని నేననటం లేదు నిర్ణయించుకోవలసింది అంటున్నాను" అన్నాడు బుచ్చి "అంటె ప్రజలని చిత్రిస్తూ, వాళ్ళకి తెలీని—వాళ్ళల్లో వున్న అజ్ఞానాన్ని వెలికితీసి, అవి తప్పంటూ బోధించి, చివరికి యిది దారి, దాని ఫలితాలు యివి అని చూపించాను ఇక నిర్ణయించుకోవలసింది ప్రజ''

"అయితే వాళ్ళనలా నడపడానికి ఓ నాయకుడంటూ కావాలా ?" అన్నాడు జగన్

"ఆఁ"

"అలాంటివాళ్లు ఎక్కడ దొరుకుతారు వీళ్ళకి ?"

"వాళ్ళకి దొరకడమేవిఁటి ? వాళ్లల్లో నే ఉత్సాహవంతులు, కార్యదీక్షాపరులు పూనుకోవాలి సహజంగా వాళ్లు ఎన్నో కష్టాలపాలౌతారు చివరికి ఎవరికోసం నడుం బిగిస్తారో వాళ్లే, వీళ్లని బాధిస్తారు "

"నీ కథలో అలాంటి నాయకులెవరున్నారు ?" జానకి అడిగింది

"భారతి అనే శ్రీమంతురాలు లేదూ ఆమె—"

"నాయకుడు స్త్రీగా ఎందుకు తీసుకొన్నావ్ ?" అన్నాడు జగన్నాథ్

"అసలు 'బేస్' అంతా స్త్రీమీదే"

జగన్నాథ్ చిరునవ్వు నవ్వుతూ "అక్కడే కథ కాస్త అసహజంగా కనిపించింది" అన్నాడు

"కాదు" అని జానకిని ఉద్దేశించి "అయితే, నీ అభిప్రాయం ?" అడిగాడు

జానకి తల అడ్డంగాతిప్పుతూ అంది "ఇందులో నా అభిప్రాయం ఎందుకులే నీ అభిప్రాయం చెప్పు"

"సరె అయితే ఇటు చూడు జగన్, కథ మగాడితో మొదలయింది అతని ఆడుగులకి మడుగులొత్తే ఆడది—భార్య అనుకో—కాని ఆమె లేకండా అతను క్షణం వుండలేడు, కాని మిగతా ఇల్లాళ్లు ఆమెకి విధించిన పరదా, మొగడుతప్ప పరాయిమగాడు కంటపడగూడదనే ఆంక్ష ఆమెని నైతికంగా ఖూనీ చేసేశాయి

"అలానే మరో చదువుకొన్న స్త్రీ వీళ్ళని ఎదిరించేసరికి ఎన్నో మాటివిరుపులకి గురికావలసివచ్చింది భర్త చదువుకొన్నవాడే కాని వాతావరణం అతనిలో కలిగించిన చిన్నచూపు, భార్యమీద ప్రసరిస్తుంది సామాన్యకుటుంబంలో పుట్టిపెరిగిన ఆ అబల వెలుతురులోకి పోలేక, ఈ మాటలకి భయపడి అందరికీ విరోధినైపోయానే అనే మనోవ్యాధితో మరణిస్తుంది

"ఇక్కడితో కథ ఆపుచేసినా ఏం చెడిపోదు అది కథకుడి చేతిలోపని కాని విమర్శన ఒక ఆపరేషన్‌లాంటిదని అనుకొంటే, ఆ ఆపరేషన్ తర్వాత సమాజంలో కుళ్లునంతా తీసిపారేసి గాయాన్ని అలా గాలికి వదిలేస్తే, సెప్టిక్ అయి మనిషి చచ్చిపోడు ? అందుకేం చెయ్యాలి ? మందులు వేసి, కట్టుకట్టి గాయాన్ని మాన్పాలి. అంటె కథని విమర్శనతో ఆపుచేయకండా, ఒకదారిచూపిస్తూ ముగిస్తే కథ సార్థకమవుతుంది" అని క్షణం ఆగి—

"ఇప్పుడీ కథ సమాజంలో ఎందుకూ పనికిరాకండా పతనమైపోతున్న స్త్రీ గురించి, స్త్రీలోకంలో చైతన్యంగురించి అలాంటప్పుడు స్త్రీలని నడపడానికి మరో హారేం పనికొస్తారు ? అందుకు ఆగర్భ శ్రీమంతురాలైన భారతిని—స్వయంగా ఈ కష్టాలు, అపహాస్యాలమధ్య పెంచి, అనుభవింపజేసి—చివరికి ఎన్నివిధాలుగా పటాపంచలు చేయగలిగిందీ వ్రాసి ముగించాను" అన్నాడు


జగన్నాథం మాటాడలేదు ఈ కథలో తనకి ఎంతవరకూ భాగంవుందని జానకి ఆలోచించుకొంటోంది అయితే తన జీవితం సమాజానికి బలికావలసిందే ? ఈ తలంపుకలిగిన తక్షణం కళ్లనీళ్లు మెల్లగా తిరిగాయి అదృష్టవశాత్తు ఎవరూ గుర్తించలేదు

"ముగింపులో నువ్వు సూచించిన 'స్వర్గం' మన సమాజంలో ఎంతకాలానికి 'ఫ్లరిష్' అవుతుంది ?" అన్నాడు జగన్నాథం

"మనమందరం నడుములు బిగిస్తే"

"నువ్వూనా ?"

"అవసరం వస్తే"



"అదేమిటి? 'మనమందరం' అనేదాన్లో నువ్వు చేరవా?"

"చేరుతాను కాని మనిషిజీవితానికి ఎన్నో కోణాలువున్నవిరా ఒక్కొక్క కోణంనించి ఒక్కొక్కవ్యక్తి పురిపెట్టి సంస్కరిస్తే, మనిషి జీవితం హాయిగా సమపాళ్ళలో పోతుంది అవి ఆర్థిక, సాంఘిక, నైతిక కోణాలు కాని సాహిత్యమనేది వీటన్నిటిమీద అధికారంతీసుకొని డైరక్టు చేస్తుంది ఒకేవ్యక్తి అన్ని విధానాల్లోనూ పనిచేయలేగు నేను చివరికోవకి చెందుతాను గాబట్టి నాకు కాలినడకకంటె కలం ముఖ్యం"

వాదన పొడిగించడానికి యిష్టంలేక జగన్నాథ్ నిశ్శబ్దమయ్యాడు బుచ్చిబాబు జానకికేసి చూశాడు ఈసారి ఆమె ముఖం ఆనవాలుపట్టడానికే వీలులేకండా వివర్ణమైపోయింది జగన్నాథ్ ఆమెకేసిచూసి నవ్వుతూ అడిగాడు

"మీఅన్నయ్యతో మీరువికేభవిస్తారా?"

జానకి అవుననలేగు, కాదనలేదు కాసేపు మరివుంటే కళ్ళనీళ్ళు కిందపడతవని తలతిప్పుకొని టీ తెస్తానని నెపంమీద లోపలికి వెళ్ళిపోయింది

బుచ్చిబాబు వెళ్ళిపోతున్న జానకికేసే చూస్తూ వుండిపోయాడు చాలసేపటివరకు నోటమాట పెగల్లేదు సరిగదా జగన్నాథ్ వేసిన రెండు ప్రశ్నలకి సమాధానం యివ్వలేదు చివరికి ఎందుకన్నాడో ఒక నిట్టూర్పు విడుస్తూ అన్నాడు

"ఈ కథ నా అనుభవంరా, జగన్"

"అవునందుకే అంత బాగుంది"

మళ్ళా కాసేపటివరకు బుచ్చి మాటాడలేదు గడియారం ఐదుకొట్టింది బుచ్చి తలతిప్పి మెల్లగా అడిగాడు జగన్, వ్యక్తిమీద వాతావరణానికి ప్రభావముందంటావా?"

"చాలవుంది"

"అంటే?"

"ఒక యినపముక్క అగ్గిలో పెడితే వేడెక్కుతుంది మరీ వేడిచేస్తే అది కరిగిపోతుంది దాన్నే మామూలుస్థితిలో వుంచితే? అంతే మనిషిమీద పరిస్థితుల ప్రభావంగూడా"

"మానవనైజం మారడానికి, ఆర్థికస్థితికీ సంబంధంలేదా?"

"వుంది మనదేశం యింత మాఢ్యంగా వుండడానికి ఆర్థికస్థితి వ్యత్యాసంగా వుండటంవల్లే"

"అయితే దాన్ని సరిజేస్తే మనిషి మారగలడంటావా?"

"అహా ఆర్థిక అసమర్థత కొన్ని పరిస్థితుల్లోనే మనిషిని పిచ్చవాడుగా చేస్తుంది కాని అన్ని విషయాల్లో అది చెందదు"

"కారణం?"

"పేదవాడు పెళ్ళాన్ని చావగాని, ఎప్పుడూ చిరమొర్లాడుతూవుంటే అది సైన్సుప్రకారం ఏదో ఆహారలోపం అని తేలుతుంది కాని గనవంతులుగూడ డబ్బుమీద మోజుతో మరీ నీచంగా ప్రవర్తిస్తారు అప్పుడు?"

బుచ్చి తటాపటాయించాడు "అయితే శేఖరం ఏ కోవకి చెందుతాడు?"

"ఏం ఎందుకు?"

"వాణ్ణి నేను బావమరదికంటె స్నేహితుడుగా ఎక్కువగా ప్రేమిస్తానుకాని వాడు నన్ను అర్థంచేసుకోలేక నీచంగా ప్రవర్తిస్తున్నాడు"

"అంటే?"

ఈ విషయం పూర్తిగా అతనికి చెబితేగాని అర్థంకానట్టుంది చెప్పడానికి సంకోచించాడు కాని ఆత్మ గోలపెడుతోంది లోపల బాధతగ్గే వుపాయం అదొక్కటే మెల్లగా జానకి వివాహందగ్గరనించి, అత్తవారింట్లో ఆమె కష్టాలు, శేఖరం ప్రవర్తన, చివరికి జరిగినపర్యవసానం, తన వెళితే చంపపెట్టుతో తోసెయ్యడం అన్నీ చెప్పాడు

జగన్నాథం ఆశ్చర్యపోయాడు "నిజంగా శేఖరం యిలా ప్రవర్తించాడా?"

"అవును జగన్ వాడిని పరిస్థితులే మార్చాయో, వాడు పెరిగిన వాతావరణమే వాణ్ణలాచేసిందో తెలీటంలేదు"

ఇంకా జగన్నాథ్ ఆశ్చర్యంతగ్గలేదు ఈ ఆశ్చర్యం చివరికి జానకిమీద జాలిగా మారింది అప్పుడు తన మనస్సుని వెతుక్కున్నాడు జానకిని వూహించడానికి

ఇంతలో జానకి రెండుకప్పులతో టీ తీసుకొచ్చి టేబిల్‌మీద వుంచింది బుచ్చి తలవంచుకొనే ఒక కప్పు అందుకొన్నాడు కాని జగన్నాథానికి ఆ పానీయంమీద ధ్యాసేలేదు క్షణంపాటు ఆ బేలకేసి చూస్తూ వుండిపోయాడు సరిగా ఆ సమయానికే ఆమెగూడ తలెత్తి జగన్నాథాన్ని చూసింది వెంటనే దృష్టిని ఆ త్రోవనించి తప్పుకొంది

టీ పూర్తయినతర్వాత స్నేహితులిద్దరు బయటికి వెళ్ళిపోయారు జానకి కాలీ కప్పుల్ని లోపలపెట్టి నవలోకి వచ్చేసరికి తల్లితో మాటాడుతూ సుందరమ్మ కనిపించింది చిరునవ్వుతో జానకివచ్చి వాళ్ళ దగ్గరకూచొంది సుందరమ్మ ఆగి, వీధికేసి ఒకచూపు విసిరి అడిగింది

"అతనెవరు జానకీ?"

జానకి యథాలాపంగా సమాధానమిచ్చింది "బుచ్చి స్నేహితుడట, ఎం ఏ క్రితం ఏడాదే పాసై వీరేశలింగం హైస్కూల్లో మాష్టరుపనికి వచ్చారట"

సుందరమ్మ మందహాసంచేస్తూ "పాపం! మరో బ్రతుకుతెరువు కనిపించలేనట్టుంది పంతులపనిలో ప్రవేశించాడు అదృష్టవంతుడు" అంది ఆ అదృష్టవంతుడని నొక్కిచెప్పడంలో ఆమె తన భర్త అదృష్టాన్ని గూడ కలిపిచెప్పిందని జానకి వూహించకపోలేదు

కాని ఈ అనవసరప్రశ్నలు జానకికి మహా చిరాకుని కలిగించాయి ఆమె ఈ ప్రశ్నలేవో కాక అనుమానంగానే వేసిందనీ జానకి మనస్సు అసహ్యంతో వికలమైపోయింది మరోమాట ఆడలేదు గిరుక్కున లోపలికి వెళ్ళిపోయింది (ఇంకా వుంది)


## బిడ్డల అజీర్ణమా?

**GRIPELIX** త్రుటిలో వారికడుపునొప్పి, వాంతిభేదులు, ఉబ్బరము జ్వరము, దగ్గు ఈడ్పులు మొదలగు వాని నెల్ల కూరించి, వారికి హాయి, మీకు ఆనందము కూర్చును, ఏమరకండి ఈదివ్యామృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడుచు బలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది



**గ్రైపెలిక్స్**

*Mfrs* Synthetic Medical Products

Madras 10 — Ongole

*Stockists* Standard Drug & Chemicals

131, Nainiappa Naik St, Madras

## ఓహో - అదేంవిటామాట??

"సంతానం కుళ్లి కృశిస్తూ ఉంటే తల్లికి క్షోభ కాదూ??

భారతాంబ తన **కుష్ఠు** సంతానం కోసం ఎంతని విచారిస్తోందో—!!!

ఇదిగో—మా 32 సంవత్సరాల అనుభవంతో ఇస్తూఉన్న అభయం!!

బుకు నేడే వ్రాయండి

**రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)**

H O **గోపాలపురం** P O

(వయా)—తణుకు, తూ॥ గో॥ జిల్లా

పెద్దకథ

# అపశ్రుతులు

శ్రీ యస్. ఆర్. నంది

[గత సంచిక తరువాయి]

## 4

ఎనిమిది పక్షాలు చూతంలో లయమయ్యాయి

జానకి, తల్లి మాట కాదని, తండ్రిని ఒప్పించి, ఇచ్ఛి అంగీకారాన్ని తీసుకొని కాలేజీలో జాయినయింది నాలుగేళ్ళ మతుపంలో ఈ వాతావరణం కొత్తగా అనిపించింది మళ్ళా కొత్త స్నేహితురాండ్రు తయారయ్యారు కొత్త సిలబస్‌తో కొత్త చదువు ప్రారంభమయింది చదువు మీద కూడ చాల శ్రద్ధగా వుంటోంది

కాలేజీలో చేరటం ఒక విధంగా జగన్నాథంతో జానకికి గాఢమైన స్నేహం కుదిరింది స్నేహితుడుగా, గురువుగా జగన్నాథం జానకిని ముందుకు తీసుకపోతున్నాడు ఆమెకి కూడ, జగన్నాథంలో ఏదో తనకే తెలీని గొప్ప శక్తి వుందనే అభిప్రాయం బలంగా నాటుకొంది తనకి కలిగే సందేహాలని ఇచ్ఛి ఎంత చనువుగా అడుగుతుందో, జగన్నాథాన్ని కూడ అలానే అడుగుతోంది సమాజం మీద, స్త్రీ మీద అతనికున్న స్థిరభావాల్లో, ఆమెకి చాల నమ్మకం వుంది

ఈ పరిస్థితుల్లో జానకి స్త్రీ కన్యగానే కాలం గడిపింది తనకు వివాహం అయినట్టు గాని, సంసారిక జీవితాన్ని కొంత వరకు అనుభవించానని గాని, అందులో తనకు కలిగిన చవిచూసి విరక్తి పుట్టిన ఆ మధురస్వప్నం విడిచి దూరంగా పోయినట్టుగాని జ్ఞాపకం లేదు స్కూల్ ఫైనల్ చదివేప్పుడు ఎలా వుండేదో, యిప్పుడూ అలానే వుంటోంది.

కాని ఒక్కొక్కప్పుడు శేఖరం జ్ఞాపకానికి వచ్చేవాడు మొదటి రోజుల్లో ప్రేమగా పిలిచే 'జానకీ' అనే పిలుపు వినిపించేది అప్పుడే ముఖాన్న కలత చెందేది. దాన్నించి తప్పించుకోడానికి తలగడలో ముఖం దాచుకొని, దాన్ని ఎక్కడికో ప్రాపంచిక బంధనాలనించే దూరంగా తీసుకపోవడానికి ప్రయత్నించేది

ఒకనాడు యిలానే సరిగ్గా కళ్ళు మూసుకొని పరుపు మీద పడుకొని వుంది. అంతలో జగన్నాథ్ వచ్చాడు. అతన్ని చూసిన తర్వాత తన తడబాటుని, ఆతృతని కప్పడానికి ముందుగా తనే లేచి నవ్వుని తెచ్చుకొని ఆహ్వానించింది

"ఏం!.. రాజా, నిద్రపోతున్నావా?"

"అసలు నిద్ర మాట్లాడేవా? అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

జానకి కూడ నవ్వింది

"ఎక్కడో వున్న యింగ్లీషు వాళ్ళంతా యూరోపియన్లు కాని యూరోపియన్లందరూ ఇంగ్లీషు వాళ్ళు కారెందుచేతనో యిది కూడా అలాంటి తర్కమేనా" అని నవ్వుతూనే అంది "మనుషులందరు మనుషులే, కాని మనుషులందరు మానవులు కారెందుకో యిదీ కూడా తెలిస్తే బాగుండేది"

ఆ వేళ మాటలతోనే జానకికి తెలికైపోయింది ఆనాటి సంభాషణ ఎలాంటిదో జ్ఞాపకానికి రాలేదు

కాని, తన మనస్సు ప్రతీక్షణం, ఈ, ఆ విషయం వైపు మనస్సు పోకుండా సరిచేసి గోలపెట్టే అంతర్యామిని ఎన్ని ప్రయత్నాలు చేసినా సమాధానపరుచుకోలేకపోతోంది పుస్తకం

ప్రతినిధులు పరిపాలన నాక్రమించుకున్నప్పటినుంచీ ఈనాటికి ఆచరణలో ఈ ఆదర్శాల పరిమితి క్రమక్రమంగా వ్యక్తమవుతూ వచ్చింది సమాజ శ్రేయస్సుకోసం వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పరిమితం చెయ్యవలసివచ్చినా, ప్రభుత్వాలు అత్యంత అప్రమత్తతతో ప్రజల శ్రేయస్సుకోసం నిత్యజాగ్రత్తతో వ్యవహరించకపోతే, ప్రజాస్వామ్యానికి అంతరించగు నేటి ప్రపంచ ఆర్థిక సాంఘిక పరిస్థితుల్ని పరిశీలించినట్లయితే, సైనిక బలంవల్లనే కాక ప్రచార వ్యవహార బలంవల్లకూడా ప్రభుత్వాలకు ప్రజలపై గల అధికారాన్ని గమనించినట్లయితే నియంతృత్వ ప్రమాదం ఎంత సన్నిహితంగా ఉన్నదో బోధపడుతుంది ప్రభుత్వాలు అధికార బలాన్ని దుర్వినియోగ పరచకుండానూ, వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రజా జీవనాన్ని భిన్నపరచకుండానూ జాగ్రత్త పడకపోతే, నియంతృత్వ ప్రమాదమో, అరాచక ప్రమాదమో సంభవించక మానవు ఈ ప్రమాదాలను నివారించవలసిన బాధ్యతకూడా పార్టీల పైన, ప్రజాహిత సంస్థలపైనా ఉన్నది ప్రభుత్వపరంగా ప్రజాభ్యుదయ కార్యక్రమాలనుబట్టి మాత్రమే కాక ప్రభుత్వాలకూ ప్రజలకూ మధ్య సహకారాన్ని సాధించగల పార్టీ ఏదో, ఆ కర్తవ్య నిర్వహణకు అవసరమైన బలగమూ, నైతిక బలమూ, ఆదర్శాలూ, సేవాశీలమూ ఏ పార్టీకి ఉన్నవో గమనించి వోటర్లు వోటు చెయ్యవలసి ఉంటుంది ఈనాడు అటువంటి పార్టీ కనపడక పోవచ్చును కాని అవసరాని కనుగుణంగా పరివర్తన చెందగల అవకాశం ఏ పార్టీకిలో ఉన్నదో, ఏ పార్టీ నాయకవర్గంపై విశ్వాసం నిలుపవచ్చునో వోటర్లు గమనించడం అవసరం ★


ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ ★

నాణ్యతయే దాని ఘనత



ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు

★ ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది అప్పాదురై నశ్యమే

ఆ. అప్పాదురై ముదలియార్ & సన్స్

55, ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.

తీస్తే భయం, పుస్తకాలు పట్టుకుని కాలేజీకి వెళితే భయం, లెక్చరర్ ప్రశ్నిస్తే భయం, చివరికి తల్లితో మాట్లాడినా భయం. ఈ భయం-తన్ని అంటిపెట్టుకొని, వేధించుక తినే భయం, తనకో పిరికితనాన్ని కల్పిస్తూ, కళ్లెత్తి మనుషుల్ని చూడటానికిగల సాహసాన్ని లేకుండా చేసేస్తోంది ఆ సమయంలో శాంతికోసం అటు నదికేసో లేక బుచ్చితో బాతాఖానీకో, జగన్నాధం కనిపిస్తే అతనితో ఏవో మాటలలో దిగి తాత్కాలిక ఉపశమనాన్ని పొందుతోంది

కాని యిదికూడ రాగా రాగా మరీ కష్టమయింది ఒకసారి తల్లి జగన్నాధంతో అంత చనువుగా తిరగొద్దంది రెండోసారి సుందరమ్మ ఏదో తనకి బుద్ధులు చెప్పొచ్చింది. మూడోసారి ఆ వీధి ఆడవాళ్ళు గుసగుసలాడారు.

ఇన్ని మాటివిరుపుల మధ్యనించి తప్పించుకొని వెళ్ళడం జానకికి ఎంతో కష్టమనిపించింది ఏ పక్క చూసినా ఎదురుకత్తే ప్రత్యక్షం ఏ మాట విన్నా, అది తనమీద వాళ్లు ఆడిపోసుకొంటున్న 'ఊసులే' అని భ్రమించేది. పైకి తన బాధని చెప్పుకునే సాహసం లేదు అసలు ఏమని, ఎవరితో చెప్పుకోగలదు? లోకమంతా తనమీద కోపైకూస్తోంటె, వీళ్ళందర్నీ మించిన ఏ మహాశక్తి ముందో తను మోకరిల్లి— రక్షించు భగవాన్—అని మొరపెట్టుకోవాలి కాని అది సాధ్యమా?

ప్రతీ విషయాన్ని బుచ్చికి చెప్పుకొనేది ఎలాంటి రహస్యమైనా అతనితో చెప్పేవరకూ నిద్రపోయేది కాదు కాని ఈ కలవరాన్ని మాత్రం చెప్పుకోలేకపోతోంది. జగన్నాథ్ ఒకవిధంగా తన హృదయ స్నేహితుడైయ్యాడు. ఆప్యాయంగా ఆదరించే గురువయ్యాడు. కాని అతనికీ తన బాధని చెప్పదు

తను ఎప్పుడూ బాధపడేది ఒక్క విషయం గురించే అదే తన్ని మరీ మరీ చంపుతోంది. పోనీ దానికే దాసోహమంటె? కాని ఏ ముఖం పెట్టుకొని తనక్కడికి తిరిగి వెళ్లగలదు? అత్తమామలు దెప్పిపొడవరు? వీధివాళ్ళు నీచంగా చూడరు? అయితే వీళ్ళని ఎదిరించాలా? ఇప్పటికే యిన్ని ఫలితాలు వెన్నులో పొడుస్తున్నాయి ఇంకా తెగించి ఎదిరిస్తే? కాని ఎలా? ముఖాన్ని చేతుల్లో దాచుకొని ఏడ్చుకొంది—మొట్టమొదటిసారిగా హృదయంనించి స్రవించిన రక్తాశ్రువు లవి

బుచ్చిబాబు లోపల లేదో రాసుకొంటున్నాడు అతన్ని చూసేసరికి ఏదో జ్ఞాపకం వచ్చినట్లు చప్పున లేచి లోపలి కెళ్లింది

"బుచ్చి"

బుచ్చిబాబు తల తిప్పి జానకికేసి చూశాడు

".. నీ కథలో సావిత్రి ఎందుకు చచ్చిపోయింది?"

బుచ్చిబాబు వెంటనే జవాబు యివ్వలేకపోయాడు జానకికేసి చూశాడు ఆ వాలకం కంఠస్వరం అతనికి అనుమానాన్ని కలగజేశాయి

"ఎందు కలా అడుగుతున్నావ్?"

"చెప్పు బుచ్చి, నాకు కావాలి, తెలుసుకోవాలి"

ఒక క్షణం ఆగి బుచ్చి సమాధానమిచ్చాడు. "మనోవ్యాధితో"

"ఆమె వీళ్ళని ఎందుకు ఎదిరించలేకపోయింది?"

"కావలిసినంత నైతికబలం లేక"

"ఒకవేళ ఎదిరిస్తే, నీ కలం ఆమెని కులటగా వ్రాస్తుందా?"

బుచ్చి ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి ఆమె దగ్గరగా వచ్చాడు అనుమానం నిజమైంది. ఆమె కళ్ళనిండా నీళ్ళు నిండివున్నాయి

"ఎందుకు జానకీ యివన్నీ—పోయి చదువుకో"

"కాదు బుచ్చి. ఆ చదువులన్నిటికంటె ముఖ్యం నా స్థితిగతులు. చదివేప్పుడు నా చెవిలో పరమ అసహ్యమైన మాటలు వినిపిస్తున్నాయి. వీటిని వొదిలించుకోకుండా చదువు లెలా చదవగలను?"

బుచ్చి ఒక నిట్టూర్పు విడచాడు. చివరికి మెల్లగా అన్నాడు: "జానకి—పులి నోటిముందు ఎరగా నిలబడినప్పుడు కూడ సాహసం, ఓర్పు కావాలి మిన్ను విరిగి మీదపడ్డా ఆ సాహసం, ఓర్పే నిన్ను నైతికంగా దిట్ట చేస్తాయి"

జానకి కళ్ళు తుడుచుకొని "నే నిక ఆ నిప్పుల్లో కాలి బాధపడలేను బుచ్చి" అంది

"నాకు తెలుసు జానకి. మనం మామూలు కుటుంబాల్లో పోతపోయబడ్డాం. వాతావరణం, పరిస్థితులు మనకి సాహసాన్ని, తాలిమిని నేర్పించలేకపోయాయి. క్షణానికి ఝల్లుబడిపోయే పిరికితనాన్ని, అంటగట్టాయి కొన్ని విషయాల్లో మనం దుర్బలులమై పూర్తిగా కృంగిపోతాం. అందుకే మన జీవితాలు యింత బాధాకరంగా వుంటున్నాయ్."

జానకి నోట మాట రాలేదు. మూగగా కళ్ళనీళ్ళు నింపుకొంటూ తల వంచుకొంది. ఈసారి బుచ్చి జానకి దగ్గరగా వచ్చి అన్నాడు: "ప్రయత్నించు జానకి. నువ్వన్న మాటలే నీకు ధైర్యాన్నిస్తాయి. ఇప్పుడు కొద్దిగా నువ్వు ఓర్పు వహిస్తే, వచ్చే తరమన్నా కొత్త సంస్కారాన్ని అలవరచుకొంటుంది అప్పుడు మనం ముసలివాళ్ళమై, యువకుల మనస్తత్వాలని అర్థం చేసుకొని మెలగుదాం"

ఈ మాటలు అంటూనే జానకిని లేవదీసి, ఆమె గదిలోకి తీసుకవెళ్ళాడు. డ్రాయరుమీద హిష్టరీ పుస్తకం విప్పేవుంది ఆమెను కుర్చీలో కూచోబెడుతూ "మొగల్ పిరియడ్ చదువుతున్నావ్-చదువుకో" అని మెల్లగా వెళ్ళిపోయాడు.

జానకి పుస్తకంకేసి చూసింది మోడరన్ పిరియడ్‌లో బ్రతుకుతూ యింకా ఏంష్టియంట్ మొగల్ పిరియడ్ గురించి చదవడం! మహామేధావులు చరిత్రలోని సారాన్ని మెదళ్ళలో పోస్తున్నారు గాని, ప్రయోగాలు చేసి ప్రజలని ఒకదారికి తీసుకరాలేకపోతున్నారు. ఛప్పున పుస్తకాన్ని మూసి, పరుపుమీద వాలిపోయింది.

ఏవో పిచ్చి ఆలోచనలు మళ్లా తిరగ మొదలుపెట్టాయి చుక్కాని లేని నౌక; దారీ తెన్నూ తెలీకండా అడుగూ అంతం లేని అఖాతంలో కొట్టుకపోతోంది. నడి ఆకసంలో మెరిసే ధృవతార సరంగు దృష్టిలో పడటంలేదు. పెనుగాలి అన్ని


## ఇంగ్లీషు విద్యాబోధిని

ఒకరి సహాయ మక్కరలేకయే ఆంగ్లభాషను తేలికగ నేర్చుకొనుటకు వీలుగ వ్రాయబడినది 30 దినములలో మంచి భాషాజ్ఞానమును నేర్వవచ్చును వెల 1-0-0 ఖర్చు వేరు

**ఆధునిక కామశాస్త్రము**

స్త్రీ పురుషులకు సంబంధించిన రహస్య విషయములు, పాశ్చాత్యుల కామకళా గ్రంథములనుండి సేకరింపబడినవి ఇందు గలవు. వెల 2-0-0

**ఈశ్వరి & కో**

**పోస్టుబాక్సు 139 - మద్రాసు**



## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "శాస్త్రాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

వేపులనించి రింయ్‌మంటూ తోసుకపోతోంది. ఆ నౌక మునిగినా అడుగులేక అలా ఎప్పుడూ మునుగుతూనే వుంటుంది. అలల తాకిడికి తట్టుకొని నిలచినా, మట్టూ వున్న పెనుతుపాను ఊపిరి ఆడనివ్వదు.

ఇంతవరకు తను నిర్దోషి. తను ఎవరికీ హాని చెయ్యలేదు. అయినా అందరూ— తన మానానతన్ని పోనివ్వకుండా హింసిస్తున్నారు. గొంతుక పోయింది. కంఠం మూగపోయింది. తలవంచుకొన్న తన్నే తల్వం... కానిది. ఎగురు తిరిగితే ... కుంటారు. తను అసలు చెయ్యాలి. తల్లి, తండ్రి, అన్న ఎవరూ వూహించలేనంతగా ఎదురు తిరగాలి. తన్ని ... చేయగలరో చూడొచ్చు.

ఈ నిశ్చయంతో జానకిలో ఏదో మొండిసాహసం తలెత్తింది. సుందరమ్మ త్తి మాటేలని, వీధి యిళ్ళల్లో మాతివిరుప్రల్ని ఖాతరు చెయ్యలేదు. వాళ్ళింకా రెగిపోయారు. అయినా జానకి మరీ మొండిగా ప్రవర్తించింది. ఈసారి ధైర్యంగా జనాన్నతో సిరిమాలకి, గోదావరి పికార్లకి వెడుతోంది—ఒక్కొక్కప్పుడు బుచ్చి లేకండానే!

తులసమ్మ యిలాంటి 'చిలిపి చేష్టలకి' ఓప్పుకుండి కాదు. చెప్పి చెప్పి యిక లాభం లేక వూరుకొంది. తండ్రి ఏం అనలేదు గాని, రెండు మూడు సార్లు చూచాయగా కూతుర్ని మందలించారు. కాని జానకి తండ్రికి ఒక్క నమస్కారం పెట్టి ఆయన మాటని తిరస్కరించింది. బుచ్చి మొదట్లో జానకి ప్రవర్తనని అంతగా పట్టించుకోలేదు. కాని ఒకరోజు తులసమ్మ వంటింట్లో ఏడ్చుకొంటూంటెం కన్నారు. దానికి కారణం తెలుసుకో లేకపోయారు. తండ్రి నడిగే సరికి ఆయన యిలా చెప్పారు.

".. స్వేచ్ఛ స్వాతంత్ర్యమనే మాటలకి ఎలాంటి పెడర్థాలని తీసుకొని, మాస్తూ మాస్తూ గోతిలో పడిపోతారో—మీ చెల్లెలి ప్రవర్తన కనిపెడితే తెలుస్తుంది. కాని వాళ్ళని నోటితో చెప్పి ఒప్పించడానికి, వాళ్లప్పుడేమైనా చిన్నపిల్లలా ఏమిటి... పోయారా!"

బుచ్చి అప్పుడు కొంత ఆలోచించాడు. మరి మాటాడలేదు. తలొంచుకొని వెళ్ళిపోయాడు. ఈ మాటలు విని, అతను జానకి మీద తీవ్రంగా ఆగ్రహాన్ని కలిగించాయి. ఆవాళ జానకి రాత్రి బాగా చీకటి పడిన తర్వాత వచ్చింది. చాల ఉత్సాహంగా వుంది. బుచ్చి దీనం కేసి చూస్తూ ఆమెని పిలిచాడు.

కూనిరాగం తీసుకొంటూ జానకి దగ్గరికి వచ్చింది.

"ఒక మాట."

"ఏమిటది?"

"నువ్వు మాటను కష్టపెట్టుకోవు కదా?"

అంత మనసు కష్టపెట్టుకోవలసి నంత గొప్ప మాట ఏమిటని అనుకొని "అబ్బ— ఎందుకు మనసు కష్టపెట్టుకోవడం!" అంది.

"నువ్వు, నువ్వు అంతగా జనాన్నతో..."

నోటిలోని మాటలు నోటిలో వుండగానే జానకి అర్థమయి, అగ్నోకిలో అందుకొంది. "తిరగకూడదనా?" అంటూ నవ్వి "ఎందుకైనా మనసు కష్ట పెట్టుకుంటానా అని అడిగావ్?" అంది.

"కాదు జానకి, నువ్వు తిరగొద్దు అని కాదు నేననేది. కాని యింట్లో ఒకసారి చూడు. అందరూ ఎలా కృంగి పోతున్నారో. అమ్మయితే ఈ రెండు రోజులు బ్బించి పచ్చిమంచినీరన్నా ముట్టలేదు."

జానకి గొంతుక మారింది. పొంగుకుతున్న ఏడుపుల్ని అదుపులోకి తీసుకరావాలని ప్రయత్నిస్తూనే—"నేనిలా తిరుగుతున్నానని, అమ్మ తిండి మానేసిందా?" అంది.

"నువ్వు తిరుగుతున్నందుకు కాదు. నీ మీద వూళ్ళో వాళ్ళు ఆడిపోసుకొంటున్న మాటల్ని విని సిగ్గుతో చచ్చిపోతోంది. తిండి సహించక ఏడుస్తూ కూర్చుంటోంది. అవిమాత్రం... యిలా నువ్వు ... పోయిందంటే మనకు వూళ్ళో తలెత్తుక తిరిగే యోగం వుండదు."

జానకి ఆవేశం ఆగింది కాదు. క్షణంలో తీవ్రత హెచ్చింది. అయినా పిటన్ని ... కప్పుకొంటూ ... గా అంది. "ఓహో! నలుగురి ... ఎదిరిస్తావన్నాను. సంఘానికి ఒక్కడే ... వీడియో వేసేవాళ్ళలో తలెత్తుక తిరగలేనని బాధపడుతున్నావా?"

"అవును, జానకి, నిజంగా విచారమే. సంస్కరణ అంటే కట్టె విరచినట్టు చెప్పిన మాటాడి విడిపోవడం కాదు. వాళ్ళకి సౌమ్యంగా స్నేహభావంతో బోధలుచేసి నయాన ఒకదారికి తీసుక రావలసిందే. కాని యిలా విడిపోవడం వల్ల, మనం మన శక్తినే కోలుపోయి—అందరూ మన్ని చూసి వెక్కిరిస్తున్నారని బాధపడి పోతాం. చివరికి దాంతోనే కృంగిపోతాం. అదీ గాక కొన్ని మన బంధువులు నా... ఈ బంధుత్వాలు ఎప్పుడైన్నా బంధించి, ఒక సహకార జీవితాన్ని కల్పించేవి. అలాంటప్పుడు వీటన్నిటినీ తెంపుకొని దూరంగా పోవడం నిజంగా అవివేకమే."

జానకి వెనుకంజ వేసింది. మళ్ళా మనస్సు స్థిరత్వాన్ని కోలుపోతోంది. ఇంతవరకూ భయంతో కంపించిపోయింది. ఇప్పుడు ... మానస్సుని దిట్టపరుచుకొని ఒక క్రమానికి వచ్చేసరికి ఎంట్లో యిలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇవి ఆమెని మళ్ళా కలవర పరచసాగాయి. ఊహు—ఏమయినా సరే, తను వీటిని ఖాతర్ చెయ్యకూడదు. బుచ్చిని మెల్లగా పిలచి—

"బుచ్చి; నాకిక ఏ ఆశా లేదు. జీవితానికి, నీతి నియమాలకి దూరమైపోయాను. నన్ను నా మానాన వదిలెయ్యరాదూ?" అంది నిశ్చలంగా.

"కాని జానకి నువ్వు యింట్లో పరిస్థితులని గూడ..."

"నాకిక ఏమీ నచ్చ చెప్పకు బుచ్చి. నేను నేను జనాన్నతో పెళ్లి చేసుకోబోతున్నాను."

"ఆఁ!" అన్నాడు బుచ్చి ఒక్కసారే.

ఆ ఒక్క చిన్నమాట, నిజంగా బుచ్చి తన్ని ... భూకంపంలా తగి...


# వినపాముల సీతారామయ్య అండ్ కో.,

పార్కు రోడ్డు :: విజయవాడ.

గుంటూరు బ్రాంచి :: రైలుపేట, గుంటూరు.

ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల - పొన్నూరు - తెనాలి - నర్సారావుపేట - మార్కాపురం - ఏలూరు - రాజమండ్రి

"పెట్టర్", "పెట్టర్-పీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కర్" పంపులు, చెఱకుగానుగలు, "కిర్లోస్కర్-బ్రష్" మోటారు పంపుసెట్లు.

సేల్సు - సర్వీసు గ్యారంటీ,

— డిస్ట్రిబ్యూటర్లు —

కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.

లింది ఉద్వేగంతో శ్వాస స్థంభించి పోయింది

"అంగీకరించవా?" అంది జానకి

ఈ సారి ప్రయత్నం చేసి నోరు విప్పాడుగాని, అవి నూతిలో గొంతుకలా వినిపించాయి

"నాకు తెలుసు బుచ్చి నువ్వు గొప్ప రచయితవే సంఘంలో మార్పు రావాలని నీ సాహిత్యంతో గోల పెడతావు కాని అంతరంగికంగా నీ యింట్లో అలాంటి మార్పులకి ఒప్పుకోలేవు"

ఇంత నిందని బుచ్చి వినలేకపోయాడు "నిన్ను ప్రమాణం చేసి పెళ్లి చేసుకొన్న వ్యక్తి బ్రతికుండగానే, మరొకరిని పెళ్లి చేసుకోవడం సంస్కారమా జానకి?"

"అవును" అంది జానకి తడుముకోకండా

"ఏ విధంగా అని నేను అడిగొచ్చా?"

"బుచ్చీ, నీకు అంతా తెలుసు, తెలిసి గూడ ఎందుకో నన్ను రేపుతున్నావ్" జానకి కంఠం వణికింది

"అలా అనకు జానకి స్వేచ్ఛగా తిరగడం సమాజంలో మార్పుని తీసుకొస్తుందని నువ్వు భావిస్తున్నట్టయితే, ఆ నీ అభిప్రాయంలో ఛాందసం ఎక్కువగా వుంది మాధుర్యాన్ని మూర్ఖత్వంతో నాశనం చేయలేవు"

"ఇది మూర్ఖత్వం కాదు"

"నువ్వను కొంటున్నావ్ కాదని కాని నిన్నూ, నన్నూ విమర్శించేది లోకం దానికి మటుకు మనం తల ఒగ్గవలసిందే"

"బుచ్చీ, నీ వేదాంతం మార్చుకొంటున్నావ్"

"లేదు జానకి నే నెప్పుడూ అదే అంటాను సమాజమంతా మూర్ఖులతో నిండి లేదు అక్కడా, యిక్కడా మనకంటె గొప్ప వాళ్ళున్నారు కాని మనం అటు మహామేధావులకి, యిటు పరమ మూర్ఖులకి చెందం అందువల్ల యిద్దర్నీ మనతో కొలుపుకొని విమర్శిస్తాం కాని అది విమర్శ కాదు—వెటకారం, కుత్రతన పు వెక్కిరింపు"

ఈ సారి జానకి మాటాడే ప్రయత్నాన్ని చేయలేదు మౌనంగా తలొంచుకుంది

"ఈ మాటలు విమర్శించుకొని ఒక నిశ్చయానికి రా జానకి" అని వెళ్ళిపోయాడు బుచ్చి

చాల సేపటి వరకు జానకిలో చైతన్యం లేదు ఒక నిశ్చయానికి రావాలి ఎలా, ఏ నిశ్చయానికి రావాలి? తన నిశ్చయం ఒకటే—జగన్నాధ్‌తో వివాహం అవును అదే నిశ్చయం తిరగ గూడదు

తెల్లవారింది స్నానపానాలయిన తర్వాత బుచ్చి అటు బజారుకేసి వెళ్ళాడు మనస్సంతా వికలమై పోయింది జానకి భవిష్యత్తు గురించే వాపోతున్నాడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యమంటూ తప్పుతోవలు పడుతోంది బోధించి ఒప్పించే వయస్సు కాదది తనకి తానే ఆలోచించి నిర్ణయించుకోవలసింది

ఇంతవరకు శేఖరం దగ్గరనించి ఎలాంటి వార్త లేదు పత్రికల్లో గూడ వాడి రచనలు రావటం లేదు వాడేం చేస్తున్నట్టు? యిప్పటికైనా వాడి మనస్సు మారి వుంటుందా? యధార్థ విషయాన్ని వాడు యిప్పటికైనా గ్రహించాడో లేదో.

ఇంతలో ఎవరో భుజం పట్టుకొని వెనక్కి లాగారు బుచ్చి ఆగి వెనక్కి చూశాడు జగన్నాధం! మళ్లా ముఖం తిప్పేసుకొన్నాడు బుచ్చి ప్రవర్తన అర్థం గాక జగన్నాధం అడిగాడు "ఏరా, అలా వున్నావ్?"

బుచ్చికి మరింత అసహ్యం కలిగింది ధప్పున భుజం మీంచి చెయ్యి తీసేశాడు

"ఒకర్లో ఎక్కువ నమ్మకని కలిగుండడం గూడ ఆత్మవంచనే"

"ఏం?"

"అర్థం గాక పోతే నీ అంతరంగాన్నడుక్కో"

బుచ్చిబాబు చిరాకు జగన్నాధానికి అర్థం కాలేదు ఇంట్లో ఏదో జరుగుంటుందనుకొన్నాడు ఎదురుగా వచ్చి "ఏవిట్రా బుచ్చి, ఈవాళింత చిరాకుగా వున్నావ్?" అన్నాడు

"స్నేహితుడు సోదరుడుతో సమానమంటారు కాని నువ్వింత నీచుడవని తెలిసుంటె నా యింట అడుగు పెట్టనివ్వకపోదును"

జగన్నాధ్ గొంతుకలో వెలక్కాయ పడ్డంత పనైంది అర్థంగాక బుచ్చికేసి తేరపారి చూస్తూ వుండిపోయాడు చివరికి అనగలిగాడు "అసలు విషయం చెప్పకండా అంత నింద మోపటం దేనికిరా?"

"నేనేం చెప్పవలసింది లేదు కాని మన చిన్ననాటి స్నేహాన్నైనా జ్ఞాపకం తెచ్చుకొని, మా యింటికి యిహ మీంచి రావద్దు"

ఈ స్వరంలోగల ప్రార్థన జగన్నాధాన్ని ఆలోచనలో పడేసింది అగస్మాత్తుగా యిలాంటి మార్పు బుచ్చిలో ఎందుకు కలిగింది? తన్ని అనుమానిస్తున్నాడా? ఎందుకు? మళ్లా మెల్లగా బుచ్చిని పిలచి కారణం చెప్పమని అడిగాడు ఈ సారి బుచ్చి కసిరాడు అయినా పట్టు విడవకండా స్నేహితుని చెయ్యి పట్టుకొని జాలిగా—

"అంత శిక్ష విధించిన తర్వాత గూడ నా తప్పు చెప్పవేం బుచ్చి?" అన్నాడు.

ఈ మాటలకి బుచ్చి కొస్త చలించాడు.

(44-వ పేజీ చూడండి)



# అపశ్రుతులు

(౧-వ పేజీ తరువాయి)

తలెత్తి చూసేసరికి జగన్నాథం కళ్లు రెండూ చెమర్చి వున్నై. బుచ్చి కంగారు పడ్డాడు. కాసేపు నిశ్శబ్దానంతరం అన్నాడు.

"జగన్! [illegible] నా [illegible] అని తెలుసు. నాకేదో తాత్కాలిక వ్యామోహాలకి [illegible] నీకే విషయం తెలియందీ [illegible] తెలుసుండే ఇవ్వాల ఈ పని [illegible] న్నావ్."

"అసలు ఏమిటని అనుకుంటున్నావు బుచ్చీ?"

"ఇంకా విడదీసి చెప్పాలా? అయితే విను: నువ్వు... జానకిని రేపి, ఆమె నీ మీద ప్రేమ గలిగి పిచ్చెత్తి పోయేట్టు మార్చి..."

ఇక ఈ మాటలు వినలేక జగన్ చెవులు గట్టిగా మూసుకొని 'బుచ్చీ' అని అరిచాడు.

"బుచ్చీ! నిజంగా, నువ్వేనా ఈ మాటలంటున్నావ్? జానకి కేవలం నీ చెల్లెలే అనుకొంటున్నావా? నేనంత నైచ్యానికి పాలుకొంటానా? నువ్వలా నమ్మావ్ బుచ్చీ?"

బుచ్చి నోట మాట లేదు. నిశ్చేష్టుడై కొయ్యబొమ్మలా వుండిపోయాడు.

"...ఇంతటి అనుమానం నీకెందుకు కలిగింది బుచ్చీ?"

బుచ్చి వెక్కుతూ అన్నాడు. "...జానకే అంది."

"అబద్ధం నేను నమ్మను. జానకి అలాంటిది కాదు. ఆమెని అర్థం చేసుకోవడంలో నువ్వు అపోహపడుతుంటావ్. లేక ఏ మాట కే మాట విని అపార్థమించావో"

బుచ్చి ఆ క్షణంలో ఎందుకో సిగ్గుపడ్డాడు. ముఖాన్ని జగన్‌కి చూపలేకపోయాడు. జగన్నాథం ఏమీ అనకుండా బుచ్చి చెయ్యిపట్టుకొని "రా, నాతో. జానకి నడిగి చెప్తా" అంటూ బుచ్చి యింటికి తీసుకువెళ్ళాడు.

ఇద్దరూ లోపలికి వచ్చారు. వెళ్ళి జానకిని తీసుకురమ్మన్నాడు జగన్. బుచ్చి మాటాడకుండా లోపలికి వెళ్ళాడు. జానకి తన గదిలో లేదు. వంటింట్లో లేదు. వసారాలో లేదు. కంగారుగా యిల్లంతా గాలించాడు. డాబా మీద కూడా కనిపించ లేదు. తల్లి నడిగితే తెలియదంది. తండ్రి చూడనే లేదన్నాడు. దొడ్లోకి వచ్చాడు అక్కడా లేదు. వెనక్కి తిరిగాడు. అంతలో పెద్ద శబ్దం వినిపించింది. బుచ్చి అటువైపు చూశాడు. నూతిలో బుడగలు వినిపించాయి. ఏం ఆలోచించలేదు. పెద్ద కేక వేసి [illegible]శాడు.

ఈ కేకకి పంతులుగారు, జగన్నాథం నూతి దగ్గరకి వచ్చారు. నూతిలో నీరు పొంగిపోతోంది. వెంటనే జగన్నాథం తాడు లోపలికి విసిరాడు. కాని లోపలనించి తాడు ఎవరూ పట్టుకోలేదు. మెల్లమెల్లగా నీళ్లలో బుడగలు వచ్చి పోతున్నాయి. రెండు మూడు నిముషాల వరకు అలానే అయింది. లాభం లేక జగన్నాథం తాడు పట్టుకొని లోపలికి దిగాడు.

బుచ్చికి కొంత వూపిరుంది. జగన్నాథం దిగీదిగగానే బుచ్చిని, అతని చేతుల్లో వున్న మనిషిని నీటిపైకి లాగాడు. చూసి ఆశ్చర్యపోయాడు. జానకి! ఆమెని వెంటనే భుజం మీద వేసుకొని, తాడు పట్టుకొని పైకి వచ్చేశాడు. తర్వాత బుచ్చి వచ్చాడు. ఒడ్డుకి వచ్చేసరికి తూలిపోయాడు. జానకి శ్వాస ఆగిపోయింది.

ఈ గోలకి జనమంతా కూడిపోయారు. వాళ్ళందర్నీ తప్పించి జగన్ ఆమెకి ప్రథమ చికిత్స చేశాడు. నీళ్లు చాల ఊపిరితిత్తుల్లోకి వెళ్ళిపోయాయి. నూతికి చిన్న దెబ్బ తలకి గాయం పడింది.

కాసేపటిలో డాక్టరు వచ్చారు. లోపల గదిలో జానకిని వుంచారు. స్మెల్లింగ్ సాల్ట్స్‌తో బుచ్చికి తెలివొచ్చింది. కాని జానకికి తెలివిరాలేదు. ఇంట్లో వాళ్ళందరూ ఆదుర్దాగా చూస్తున్నారు. డాక్టరు పరీక్షించి చివరికి నిరాశగా పెదవి విరిచేసరికి తులసమ్మ ఒక్కసారిగా గొల్లుమంది. డాక్టరు అందర్నీ బయటికి పంపించేశారు.

గదిలో ముగ్గురే మిగిలారు. జానకి శవం, డాక్టర్, జగన్. డాక్టరు మళ్ళా నాడి చూశారు. నాడి దొరకలేదు. [illegible] చివరికి ఆతని పెదవుల్లో చిన్న చిరునవ్వు ప్రసరించింది.

"మిస్టర్! నువ్వు అదృష్టవంతుడివోయ్." అన్నారు డాక్టర్.

"క్షమించండి డాక్టర్! ఈమె నా సిస్టర్" అన్నాడు జగన్నాథం.

"సారీ... అయితే ఈమెకి మ్యారేజ్ కాలేదా!"

"అయిందండి.. అవన్నీ ఎందుకు లెండి డాక్టర్.."

ఇంతలో జానకి మెల్లగా కళ్ళు తెరిచింది. డాక్టర్ ఆక్సిజన్ కొద్దిగా యిచ్చారు. ఆమె కళ్ళు విప్ప చూసేసరికి అరగంట పట్టింది. డాక్టరు చిరునవ్వుతో "ఇప్పుడా తలుపు తెరవండి" అన్నారు.

జగన్నాథం తలుపులు తెరవడం తరవాయి, అందరూ ఒక్కసారిగా వచ్చి పడ్డారు బుచ్చి తిన్నగా జానకి పక్కకి వచ్చి ఆత్రంగా ఆమెని చూశాడు.

డాక్టరు కాసేపటికి వెళ్ళిపోయారు. జగన్నాథంగారు చాలసేపు వుండి వెళ్ళిపోయారు. పరుపు మీద జానకి నిద్రపోయింది. ఆరాత్రికి జానకి వేడిపాలు [illegible] యిచ్చారు. తులసమ్మ ఆ రాత్రంతా కూతురు మంచాన్ని కాచుకొనే వుంది. తెల్లవారేసరికి జానకి లేవగలిగింది.




గనోక్విన్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

మధ్యాహ్నం జగన్నాథం వచ్చాడు. బుచ్చి భోజనం చేస్తున్నాడు. జానకి పడక కుర్చీలో పడుకొని పరధ్యానంగా ఏదో ఆలోచిస్తోంది. జగన్నాథాన్ని చూసి లేవబోయిందిగాని, అతను వారించాడు.

"శరీరంల్లో ఎలా వుందమ్మా?" అనడిగాడు పక్క కుర్చీలో కూర్చొంటూ.

ఈ కొత్త సంబోధన జానకికి చాల ఆశ్చర్యాన్ని కలిగించింది. అతనికేసి అర్థంగాని చూపు చూస్తూ కళ్ళప్పగించి వూరుకొంది.

ఇంతలో బుచ్చి లోపలనించి వచ్చాడు. తువాలతో చేతులు తుడుచుకొంటూనే స్నేహితుణ్ణి పలకరించి మరో కుర్చీలో కూర్చొన్నాడు. జానకి చిరాకుగా నుదుటి మీద చేయ్యి వేసుకొంది.

బుచ్చి చిరునవ్వుతో జానకిని, జగన్నాథాన్ని చూస్తూ "జగన్! ఈ జానకివుంది చూశావ్" అబ్బ! మనుష్యుల్ని తెగ ఆదరగొట్టేస్తుంది. నిన్న సమయానికి మనం లేకపోతే ఈపాటికి యిల్లంతని దుఃఖాలలో నింపేసి వుండేది" అన్నాడు.

జగన్నాథ్ చిరునవ్వుతో జానకి కేసి చూశాడు. జానకి తల తిప్పకుండానే అంది: "మళ్ళా నిప్పుల్లో కాల్చడానికే నన్ను బ్రతికించారు"

సమాధానం మరోలా వస్తుందనుకొన్న బుచ్చి ఈ సమాధానానికి నిశ్చేష్టుడై అలానే వుండిపోయాడు. జగన్నాథ్ తలొంచుకొన్నాడు. జానకి మరో మాట అనలేదు.

మర్నాడు సాయంకాలం టీ అయిన తర్వాత బుచ్చి, జానకి ఏదో తీవ్రంగా చర్చించుకొంటున్నారు. ఇంతలో జగన్నాథ్ వచ్చాడు.

"ఏమిటి చాల 'హాట్ డిస్కషన్' సాగిపోతోంది?" అన్నాడు, బుచ్చి చూపించిన కుర్చీలో కూర్చొంటూ.

బుచ్చి చిరునవ్వుతో అన్నాడు: "జానకి ప్రతీవిషయం తనకేదో కొత్త విపత్తుని తెచ్చిపెడుతుందనే బాధపడుతోంది. ఆ బాధతోనే వాటిని విసర్జిస్తోంది. ఆక్రోశం పట్టలేక చివరికి తిట్టి [illegible]"

జగన్నాథం ఆమెకేసి చూసి, బుచ్చిని ఉద్దేశించి అన్నాడు: "జానకి మనస్సు చాల సున్నితమైనది—బహుశః అందువల్లే కాబోలు ఎంత చిన్నకష్టానికైనా పెద్దగా బాధపడిపోతుంది"

జానకి తలవంచుకొంది.

"జానకి ఏ విషయాన్ని పూర్తిగా తెలుసుకోవాలని కోరదు. సగం అనుభవించి 'నా' అని బయటికి తప్పుకొంటుంది. ధైర్యంగా ఎదిరించి, ముఖ్యకారణాలు తెలుసుకోకుండా దాన్ని అపార్థం చేసుకొంటుంది" అన్నాడు జగన్.

ఇది ఏ ఉద్దేశంతో అన్నాడో బుచ్చి గ్రహించగలిగాడు.

జగన్నాథ్ తిరిగి ప్రారంభించాడు: "నాకు శరీరంవిషయం అంతగా తెలీదు. కాని నా విషయంలో నన్ను నేను పరీక్షించుకొని, జానకిని చూసేసరికి చాల జాలి కలుగుతోంది... నేను యిప్పటికీ జానకిని నీలానే ప్రేమిస్తున్నాను. కాని నన్ను జానకి మరోలా అర్థంచేసుకొని నిన్ను ఎదిరించింది—కదమ్మా జానకి?"

జానకి గుండె ఒక్కసారిగా ఆగిపోయి స్పందించింది. జగన్నాథంకేసి ఆశ్చర్యంగా చూసింది. ఆమె స్థితిని చూసి బుచ్చి కంగారుపడ్డాడు. చూస్తుండగానే కుర్చీలోంచి లేచిపోయి గిరుక్కున లోపలికి వెళ్ళిపోయింది.

పరుపుమీదపడి కన్నీళ్లు తిప్పుకొంది. 'జానకిని నేను యిప్పటికీ నీలానే ప్రేమించగలుగుతున్నాను. కాని జానకి నన్ను మరోలా అర్థంచేసుకొంది'—అంటే? తన్ని చెల్లెలిలా ప్రేమిస్తున్నాడా? తన్ని సోదరిలా చూస్తున్నాడా? తనే తొందరపడిందా?

ఆ యిల్లువదలి వచ్చి తర్వాత తను మొట్టమొదటిసారిగా జగన్నాథాన్ని చూసింది. అప్పటికి అతనిమీద ఎలాంటి అభిప్రాయం లేదు. కాని కాలంగడిచేకొద్దీ ఏవో తనకి తెలీనిభావాలు తన్ని కిందకిదింప మొదలుపెట్టాయి. అవి ఏమిటో తనకి తెలీదు. ఎంత ప్రయత్నించినా అంతు చిక్క లేదు.

కాని తను అతన్ని ప్రేమించింది. ప్రేమ అంటే యిది అని తెలీకుండానే కాంక్షించింది. అతనిలో తెలుసుకోవలసిన విషయాలు తనకెన్నో వున్నాయి. అందుకే దగ్గరగా, యింకా దగ్గరగా చేరింది. గుండెల్లో తలపెట్టుకొని వినాలనుకొంది. ఆ ఆశతోనే అందరినీ ఎదిరించి జగన్ని పెళ్ళి చేసుకోవాలనుకొంది. బుచ్చి ముఖంలో రంగులు మారాయి. జానకి భయపడింది. ఒకపక్క ప్రజ, రెండోపక్క ఇంట్లో వాళ్లు—విరోధులైపోయారు. తనెంత ఎదిరించి నిలబడాలనుకొన్నా, భయంతో కృంగిపోయింది. ఇక శరణ్యం లేదు—ఆత్మహత్యకి ప్రయత్నించింది.

కాని బ్రతికించారు. కాని తను ఏ వ్యక్తినైతే కాంక్షించిందో, అతనే 'అమ్మా' అంటూ మాటాడాడు. అతని గుండెల్లోంచి వచ్చిన మాటలేనా? ఎలా అనగలిగాడు? తన్ని అతను అర్థం చేసుకోలేకపోయాడా? తనే అతన్ని అర్థంచేసుకోలేదా?

శేఖరం జ్ఞప్తికొచ్చాడు. అతనింకా సజీవుడై వున్నాడు. తన ప్రవర్తన అతనికి తెలుస్తుంది. అతనూ ఛీత్కరిస్తాడు. ప్రజలు ఇంట్లోవాళ్లు చిన్నచూపు చూస్తారు. ప్రపంచమే తన్ని చూసి నవ్వుతుంది. వేలుపెట్టి చూపించి [illegible]. ఎలా బ్రతకాలి? ఏమిటి గతి?

సాహసంతో సమాజాన్ని ఎదిరించిన తనకి [illegible] ఎలాంటి [illegible], గట్టిగా అల్లుకొంటున్న [illegible], తనకి తానే అప్రయత్నంగా, [illegible] జారి, భయపడి—ఏ సమాజాన్ని [illegible] ఆ సమాజంలోని 'బంధనా'ల్లో తలొగ్గి ఒదిగిపోయింది.


ప్రెసిడెంట్ వనస్పతితలసూనె
ప్రెసిడెంట్ స్నో
ప్రెసిడెంట్ టాల్కం పౌడర్
సుందర నారీమణుల ఎన్నిక




తయారుచేసినది :
రతోడ్ ట్రేడింగ్ కంపెనీ,
మద్రాసు 1

నమ్మకమైన నంజనగూడు ఔషధములు
కాశ్మీర్-కుసుం
కేశ వృద్ధికి
సౌంటలక్స
దురద తెగ గజ్జలు, కాటులు మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు దంతపొడి ఫ్యాక్టరీవారి ప్రసిద్ధ ఔషధములను వాడుడు
ది యునైటెడ్ ఏజన్సీస్, 84 బందర్ వీధి మద్రాసు
శివనాథ్ [illegible], సూర్యనారాయణపేట.

అంతే! తన మనస్సుకి తానే బెదిరిపోయింది జానకి అందరూ—అరుగో—తన్ని చూపిస్తూ వెక్కిరింపుగా లేవిడీ కొడుతున్నారు వెన్ను విరిగిపోయినట్టు పరుపుమీద విరుచుకపడిపోయింది

తెల్లవారింది బుచ్చి బ్యాంకికి వెళ్ళేముందు జానకి గదిలోకి ఓసారివచ్చి చూశాడు ఆమె యింకా నిద్రపోతూనే వుంది దగరికివెళ్ళి చూశాడు అనుమానం వేసి నుదురుమీద చెయ్యివేసిచూశాడు—గోడకికొట్టిన బంతిలా వెనక్కి తూలిపోయాడు వళ్లు అగ్గిలా కాలిపోతోంది. ఇంతలో తులసమ్మ వచ్చింది ఆమెని అక్కడ వుండమనిచెప్పి డాక్టరుకోసం పరుగెత్తాడు

డాక్టరు చేతనైనంతవరకు ప్రయత్నించాడు కాని మూడురోజులవరకు జ్వరం తిరుగుముఖం పట్టలేదు సరిగదా, రోజురోజుకి మరింత పలవరింతలు ఎక్కువైపోతున్నాయి! ఈ పరిస్థితి డాక్టరుకిగూడ నిరాశని కలిగించింది బుచ్చి మరో డాక్టర్ని గూడ పిలచాడు కాని అతనూ పెదవి విరచాడు అయినా చివరివరకు ప్రయత్నం చేస్తామన్నారు

నాలుగవనాటి ప్రొద్దుట జానకి మెల్లగా కళ్లువిప్పింది జగన్నాథంగూడ వున్నాడు బుచ్చిని దగ్గరగారమ్మని కళ్ళతో సైగ చేసింది బుచ్చి వచ్చాడు వొణుకుతున్న కంఠస్వరంతో అంది

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సంతానమును కలుగచేయుటలో మా వైబ్రో ఎక్కువ ఖ్యాతివహించినది అన్ని షాపులలో దొరకును
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★

" బుచ్చి సావిత్రి. ఎందుకు చచ్చిపోయిందో. అర్థమయింది "

తర్వాత క్షణంలో కళ్లు బరువుదేరి మూతలుపడ్డాయి అది చావుతెలివని తులసమ్మ అనుమానించినట్టే అయింది ఇక దుఃఖాన్ని ఆపుకోలేక భళ్లుమంది బుచ్చి కంట తడిపెట్టుకొంటూనే ఆమెని వారించాడు కాని ఆమె మనసు కుదుటబడలేదు

జానకి మళ్ళా కళ్లు తెరచింది

"బుచ్చి! ఒక్కమాట "

ఏమిటన్నట్టు అందరు ఆతృతగా చూశారు

" నన్ను ఒక్కసారి మా అత్తవారింటికి తీసుకవెళ్ళవు?"

తులసమ్మ గుండెల్లో రాయిపడింది పంతులుగారు మాటాడలేదు బుచ్చి ఆమె ఆవేదనని తెలుసుకొన్నవాడవటంవల్ల చప్పున అన్నాడు "తీసుకవెడతాను జానకి"

ఈ ఒక్క అంగీకారానికే ఆమె జ్వరనేత్రాల్లో ఆనందరేఖలు అంకురించాయి. ఎండిన పెదవులు అస్పష్టంగా కదిలాయి

ఇంతలో బయట పోస్ట్‌మాన్ కేక వినిపించి, బుచ్చి బయటకివెళ్ళాడు. అతను టెలిగ్రాం అందించాడు బుచ్చి కంగారుగా కవరుచింపుకొని చూశాడు గుండె ఒక్కసారిగా ఆగిపోయినట్టయింది! మళ్లీ మరోసారి చూశాడు నిజమే, శేఖరం తంత్రీ యిచ్చిందే! 'చావుబ్రతుకుల మధ్య వున్నాను వెనకటిని మరచి నాకొకని రక్షించి, బుచ్చి'—ఈ రెండు వాక్యాలు చదివేసరికి బ్రహ్మచారి బుచ్చి హృదయం, పితృహృదయమై ద్రవించిపోయింది.

గబగబ లోపలికివచ్చి, జగన్నాథాన్ని పిలచి టెలిగ్రాం చూపించాడు. అయితే వెంటనే ప్రయాణంకమ్మన్నాడు జగన్నాథం. ఇదీ అదీ ఆలోచించలేదు. ఇంటిల్లపాది కట్టుబట్టలతో స్టేషన్‌కి బయలుదేరారు జానకిని సెకండ్‌క్లాసులో ఎక్కించి బుచ్చి తోడుగావున్నాడు. మిగతావాళ్ళందరు థర్డ్‌క్లాసులో ఎక్కారు

విశాఖపట్నం చేరేలోపల జానకి మూడుసార్లు మాటాడింది చివరికి బుచ్చి మెల్లగా శేఖరందగ్గరకి వెడుతున్నట్టు చెప్పాడు. జానకి ఏంమాటాడలేదు తర్వాత మూగగా రెండు కన్నీటి బిందువులని వదలింది

ప్లాట్‌ఫారంమీద జానకినిదింపి జాగ్రత్తగా తీసుకొచ్చారు జానకి కళ్లువిప్పి చూసింది అత్తవారిల్లు చూడగానే ఆమె ప్రయత్నంమీద లేచికూచొంది లోపలికి తల్లి, బుచ్చి భుజాలమీద ఆనుకొనివచ్చింది

లోపలిగదిలో మంచంమీద శేఖరం పడివున్నాడు. జానకి ఆ గదిని తేరిపార చూసింది అదే గది, అవే కుర్చీలు, అవే ఫొటోలు, వాతావరణం ఏం మారలేదు ఇటు శేఖరంకేసి చూసింది కాలుమోపలేక గుమ్మందగ్గరే నిలబడిపోయింది అదే సమయాన శేఖరంకూడ యిటు చూశాడు. ఇంతమందిని చూసేసరికి అతనికి ఎక్కడలేని శక్తివచ్చింది 'జానకీ!' అని అరచాడు పిచ్చిగా

ఈ పిలుపుకి జానకి వులుక్కిపడింది ఉవ్వెత్తుగా లేచి అందర్నీ విదలించుకొని పరుగున శేఖరం మంచంమీద వాలిపోయింది శేఖరం అప్రయత్నంగా ఆమెని పరిష్వంగన చేసుకొన్నాడు ఇరువురి కళ్లనించి కన్నీళ్లు ఝల్లున రాలాయి!

గుమ్మందగ్గర ఆగిపోయిన జగన్నాథం బుచ్చికేసిచూసి చిరునవ్వు నవ్వాడు

వీళ్ళని గుర్తించలేదు వాళ్లు క్షమార్పణలతో కన్నీరు విడుస్తున్నారు

"జానకి నిజంగా నిన్ను నానా హింసలు పెట్టాను "

జానకి నోటమాటలేదు భర్త కృశ శరీరాన్ని వేయికళ్ళతో పరీక్షిస్తూ వుండిపోయింది

"జానకీ! మన్నిక్కడ వీళ్లు బతకనివ్వరు పద వెళ్ళిపోదాం మరోదగ్గరకి" అని గభుక్కున లేచిపోయాడు శేఖరం

బుచ్చి, జగన్నాథం, కామాక్షమ్మ, పంతులుగారు, తులసమ్మ గబగబవచ్చారు ఆత్రంగా

శేఖరం ఉద్వేగం తగ్గలేదు ఊర్ధ్వస్వరంతో అరిచాడు "వీళ్లు రాక్షసులు, పశువులు, దుర్మార్గులు మనతీరు వీళ్ళకి సరిపడదు మనదారి వీళ్ళకి నచ్చదు అసలు మనమే వీళ్ళకి నైతిక శత్రువులం అందుకే మన్ని పైకి ప్రేమిస్తూ లోపల చిచ్చుపెట్టి చంపేశారు పద జానకి వెళ్ళిపోదాం "

కొడుకుమాటలకి నోటమాటలేదు సరిగదా కళ్ళనీళ్లు తిప్పుకొని రక్షణకి, వచ్చినవాళ్ళ వెనక నక్కిపోయింది కామాక్షమ్మ!

బుచ్చి శేఖరంపక్కకి వచ్చాడు

శేఖరం బుచ్చిని గుర్తించడమే తరవాయి అతని చేతులుపట్టుకొని "బుచ్చి, నన్ను క్షమించు నిన్ను ఈ పశువులమాటలు విని కొట్టాను ఈ దుర్మార్గులకిలొంగి మూర్ఖుణ్ణైపోయాను నన్ను క్షమించు బుచ్చి" బ్రతిమాలుకొన్నాడు

బుచ్చి శేఖరాన్ని మాటాడవద్దని వారించాడు

జగన్ నవ్వుతూ—"మనం సామాన్య కుటుంబీకులం శేఖర్ మనం ఈ పరిస్థితులకి అతీతులం కాలేం" అన్నాడు ★

(అయిపోయింది)